జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 27 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 142 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: ఏకాదశి - 11:36:40 వరకు నక్షత్రంజ్యేష్ఠ - నిండా రాత్రి వరకు కరణంవిష్టి - 11:36:40 వరకు, బవ - 24:48:56 వరకు పక్షంశుక్ల యోగంబ్రహ్మ - 21:08:49 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రహ్లాద్ జోషికి సవాళ్లు స్వాగతం!?

**విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించిన ప్రహ్లాద్ జోషి**

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విద్యాశాఖ అదనపు బాధ్యతలను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి అప్పగిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారు. వినియోగదారుల వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రిగా ఉన్న జోషి, ఆదివారం నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. విద్యార్థుల్లో పరీక్షల పట్ల నమ్మకం సన్నగిల్లిన ఈ క్లిష్ట సమయంలో ఆయన ఈ కీలక పదవి చేపట్టడం

మిగతా 2లో..

## దక్షిణ చైనాను తాకిన నౌల్ టైఫూన్

**ప్రావిన్స్‌లో 7 లక్షల మందికి పైగా తరలింపు**
**వందల విమానాలు, రైలు సర్వీసులు రద్దు**

ఈ ఏడాది చైనాను తాకిన అత్యంత బలమైన టైఫూన్ 'నౌల్' దక్షిణ చైనాలో బీభత్సం సృష్టిస్తోంది. ఆదివారం తెల్లవారుజామున గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ తీరాన్ని తాకిన ఈ టైఫూన్ కారణంగా హాంకాంగ్‌తో సహా పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. బలమైన గాలులు, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు 7 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు

మిగతా 2లో..

# ప్రక్షాళన షురూ..

- పరీక్షల అక్రమాల కట్టడికి ముందడుగు
- ఎన్‌టీఏ విధానంలో సమూల మార్పులు
- ఉన్నత స్థాయి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
- కమిటీని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఆధార్ రూపకర్త నందన్ నిలేకని నేతృత్వం
- పటిష్టమైన భద్రతా ప్రమాణాలకై చర్యలు
- కొత్త చట్టం ఏర్పాటు దిశగా అడుగులు
- నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టే చాన్స్



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ 2026 పేపర్ లీకేజీ, ఇతర పరీక్షల అక్రమాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) పనితీరులో సాంకేతిక, నిర్మాణాత్మక మార్పులు సూచించేందుకు ఉన్నత స్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు, ఆధార్ రూపకర్త నందన్ నిలేకని ఈ బృందానికి నేతృత్వం వహిస్తారని ఆదివారం అధికారికంగా వెల్లడించింది. పరీక్షల నిర్వహణ పారదర్శకంగా, సురక్షితంగా, సాంకేతికత ఆధారంగా జరిగేలా తగిన సంస్కరణలను ఈ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే లక్ష్యంగా ఈ కమిటీ ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎన్‌టీఏ పరీక్షల్లో ఇకపై ఎలాంటి అవకతవకలు జరగకుండా టెక్నాలజీని గరిష్టంగా ఎలా వాడుకోవాలనే విషయంపై వీరు ప్రధానంగా దృష్టి సారిస్తారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో మళ్లీ విశ్వాసం పెరిగే అవకాశం ఉంది. దేశంలోని విద్యావ్యవస్థలో నమ్మకమైన, పారదర్శకమైన పరీక్షా విధానం ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న వారు ఇప్పటికే జైళ్లలో మగ్గుతున్నారని ఆదివారం విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో ఆయన అన్నారు. ఈ కేసుల

మిగతా 2లో..

## నేటి సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీలు!

**దేశవ్యాప్తంగా కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహణ**

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) జులై 26 ఆదివారం సాయంత్రం 6 గంటలకు దేశవ్యాప్తంగా నిశ్శబ్ద క్యాండిల్ మార్చ్ నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపు జులై 25న సంస్థ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా వచ్చింది. "ప్రతి జిల్లా. ఒకే రోజు. ఒకే డిమాండ్. దేశవ్యాప్తంగా పోలీసుల అరాచకాలకు గురైన బాధితులకు సంఘీభావం తెలపండి" అనే

మిగతా 2లో..

## పార్లమెంటును కుదిపేయనున్న నీట్ ఆందోళనలు

**కేంద్రాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధం**
**పలు కీలక బిలులు ప్రవేశపెట్టనున్న కేంద్ర ప్రభుత్వం**
**నేటి నుంచి తిరిగి పార్లమెంటు సమావేశాలు ప్రారంభం**

దేశ రాజధానిలో చెలరేగిన విద్యార్థుల నిరసన జ్వాలలు, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను ఇన్నాళ్లూ కుదిపేశాయి. అయితే, మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం, కాక్రోచ్ జనతా పార్టీ తన ఆందోళనను విరమించుకోవడంతో నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగుతాయనే ఆశిస్తోంది కేంద్రం. కానీ, ఇంతలోనే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖాస్త్రం సంధించారు. విద్యార్థులపై పోలీసులు ప్రయోగించిన పెల్లెట్ గన్‌లు, సాదా దుస్తుల్లో వచ్చి లాఠీలతో విరుచుకుపడిన వ్యక్తుల తీరుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు రాసిన లేఖలో సూటిగా

మిగతా 2లో..

## 2278.14 కోట్లు మంజూరు

**అదిలాబాదులో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్**

- నిధులు మంజూరు, పనులు ప్రారంభించాలని ఆదేశాలు
- ఫలించిన ఎంపీ, ఎమ్మెల్యే ల ప్రయత్నాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు



ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26, (ప్రజా జ్యోతి): ఇక ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్, ఎయిర్ పోర్స్ నిర్మా ణాలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇటీవల ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం అదిలా బాద్ లో పర్యటించి ఏయిర్ పోర్ట్, ఎయిర్ పోర్స్ ల ఏ ర్పాటుకు అనుకూలమైన వాతావరణం కు సంబంధిం చిన వివరాలను సేకరించి కేంద్ర ప్రభుత్వం కు తమ ని వేదికను సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్ర భుత్వం అదిలాబాద్ లో ఏ యిర్ పోర్ట్, ఏయిర్ పోర్స్ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం వరంగల్ లో విమానాశ్రయం ఏర్పాటుకు ఏర్పాట్లు పూర్తి చేయగా దీంతో పాటుగా ఆ దిలాబాద్ లో కూడా ఎయి ర్ పోర్ట్ నిర్మాణానికి రంగం

మిగతా 12లో..

# రూ.25తో కొమురవెల్లికి..

- **కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం!**
- సర్వాంగ సుందరంగా స్టేషన్ అభివృద్ధి
- విశాలమైన హై లెవెల్ ప్లాట్‌ఫారమ్ ఏర్పాటు
- ప్రారంభించిన కిషన్ రెడ్డి, బండి సంజయ్
- వేలాది మంది భక్తులకు చారిత్రాత్మక బహుమతి
- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వెల్లడి

సిద్దిపేట జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లన్నను దర్శించుకునే భక్తులకు ఇకపై అద్భుతమైన రవాణా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. మనోహరాబాద్ - కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టులో భాగంగా మనోహరాబాద్ - సిద్దిపేట మార్గంలో కొత్తగా నిర్మించిన కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. దాదాపు రూ.6 కోట్ల వ్యయంతో ఈ ఆధునిక స్టేషన్‌ను దక్షిణ మధ్య రైల్వే సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసింది. సుదూర ప్రాంతాల నుంచి మల్లన్న దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తులకు ఈ నూతన రైల్వే స్టేషన్ ఒక చారిత్రాత్మక బహుమతి అని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి

మిగతా 2లో..





## రికార్డు సృష్టించిన మీరాబాయి చాను!

**కామన్‌వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు తొలి స్వర్ణం**

కామన్‌వెల్త్ గేమ్స్ 2026లో భారత్‌కు తొలి స్వర్ణ పతకం దక్కింది. మహిళల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో స్టార్ లిఫ్టర్ మీరాబాయి చాను

మిగతా 12లో..

## జూరాలకు పోటెత్తిన వరద

- ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాల ఎఫెక్ట్
- 22,600 క్యూసెక్కుల వరద ప్రవాహం
- డ్యామ్‌లకు పోటెత్తిన వరద నీరు
- డ్యామ్ నుండి నీటిని దిగువకు విడుదల
- వాయుగుండంగా మారిన అల్పపీడనం..
- ఏపీ, తెలంగాణలో భారీ వర్ష సూచన



ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నదికి జలకళ వచ్చింది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుండటంతో ఎట్టకేలకు కృష్ణా జలాలు తెలంగాణలోని జూరాల ప్రాజెక్టును తాకాయి. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లకు వరద పోటెత్తడంతో అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

మిగతా 2లో..

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటు

- తీవ్ర అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు!
- పెద్ది సుదర్శన్ రెడ్డికి కార్డియాక్ అరెస్ట్..
- మెడికల్ మిరాకిల్‌తో నిలిచిన ప్రాణం



బీఆర్ఎస్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత వచ్చింది. ఆయనకు గుండెపోటు రావడంతో ఆదివారం (జూలై 26) తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు హనుమకొండలోని రోహిణి ఆసుపత్రికి తరలించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై రోహిణి ఆసుపత్రి వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పెద్ది సుదర్శన్ రెడ్డిని హార్ట్ స్ట్రోక్‌తో

మిగతా 2లో..



# సంపాదకీయం

## వ్యతిరేకించే వారంతా రోడ్డెక్కుతున్నారు

దేశంలో ఏ ఆందోళన జరిగినా దాని వెనక రాజకీయాలు ఉన్నాయని ఆరోపించడం పాలకులకు అలవాటుగా మారింది. అంతే తప్ప ఆ ఆందోళనల వెనక ఉన్న సత్యాలను గుర్తించడం లేదు. ఆక్రందనలను వినడం లేదు. ఆందోళనల వెనక ఉన్న సమస్యలను గుర్తించడం లేదు. దేశంలో కాంగ్రెస్, బిజెపిలు ఎవరు పాలకులుగా ఉన్నా జరుగుతున్నది ఇదే. రాష్ట్రాల్లో కూడా ఇదే తరహా పాలనను కొనసాగిస్తున్నారు. దేశంలో ఇప్పుడు కాక్రోచ్ జనతాపార్టీ చేస్తున్న ఆందోళనను ముందే గ్రహించి, చర్యలు తీసుకోవడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. నీట్ పేపర్ లీక్ అయిన వెంటనే పలు రకాలుగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. కానీ కేంద్రం చూసీచూడనట్లు ఉంటూ వచ్చింది. తమకు తోచిన విధంగా చర్యలు తీసుకుంది. మళ్లీ పరీక్ష నిర్వహణకు షెడ్యూల్ ప్రకటించింది. అయితే ఇప్పుడు బొద్దింకల ఆందోళన వెనక కేవలం ఒక్క నీట్ పరీక్ష మాత్రమే లేదన్న సత్యాన్ని ఇప్పటికీ పాలకులు గుర్తించడం లేదు. బొద్దింకలు ఎవరన్నదాని పై ఆరా తీసి, వారి వెనక పాకిస్థాన్, అమెరికా, కాంగ్రెస్, ఆప్ ఉ ందన్న ఆరోపణలను ముందుకేసి, సమస్యలను పక్కన పెడుతున్నారు. కానీ బొద్దింకల వెనక ఆక్రోశం ఉంది. ఆందోళన ఉంది. ఆవేదనా ఉంది. దీనిని అర్థం చేసుకోవడంలో, పరిష్కరించడంలో పాలకులు ఏళ్లుగా విఫలం అవుతున్నారు. ఎల్‌నినో వస్తే నీటి కరువు లేకుండా చేసుకునే ఆలోచనలు కూడా పాలకులల వద్దలేదు. జలవనరులను శాశ్వతంగా ఉపయోగించుకునే ప్రణాళికలు లేవంటే వీరిని ఏమనాలి. అందుకే ఇవన్నీ కలగలిపిన నిరసనలే ఢిల్లీలో బొద్దింకల ఆందోళనలకు ప్రతిరూపంగా చూడాలి. దేశాంలో నిరాశా,నిస్పృహలో ఉన్న యువత వేదిక కోసం చూస్తోంది. బొదింకల గుంపు వెనకాల ఉండి తమ ఆందోళనల ఆజ్యాన్ని పోశారు. అంతే తప్ప వీటి వెనక ఎవరున్నారన్నది వారికి అవసరం లేదు. బిజెపి 12 ఏళ్ల పాలనలో పేరుకుపోతున్న అనేకానేక సమస్యలపై యువతలో దాగివున్న ఆగ్రహం పెల్లుబికింది. అంతకుముందు యూపిఎ పదేళ్ల పాలనలోనూ ఇలాంటి కోపమే యువతలో ఆవహించింది. దానిని బిజెపి క్యాష్ చేసుకుని అధికారానికి వచ్చింది. అధికారంలో ఉన్న వారు సమస్యలను గుర్తెరిగి పరిష్కరించడం అలవాటు చేసుకోవడం లేదు. ఎసి గదుల్లో కూర్చుని పోలీసులు ఇచ్చిన నివేదికలను ముందేసుకుని చేస్తున్న చర్చ కారణంగా ప్రజల మనస్సులను తెలుసుకోలేక పోతున్నారు. దేశంలో ధరలు పెరుగుతున్నాయి. విద్య, వైద్యం ఖరీదైనదిగా మారింది. ఆస్పత్రులు మాఫియాగా మారాయి. ప్రజల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు లక్షల్లో ఫీజులు గుంజుతున్నాయి. నిరుద్యోగం ఏటికేడు పెరుగుతోంది. అలాగే రూపాయి విలువ పడిపోతోంది. ఇవన్నీ కూడా తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలు. పాలకులు అన్నవారికి ఇవే ముఖ్యం కావాలి. కానీ సమస్యలను గుర్తించకుండా, వీటిపై ఎక్కడా మోడీ ప్రభుత్వం ఫోకస్ పెట్టిన దాఖలాలు లేవు. నాయకులు జీతాలు పెరిగాయి. అలా అనడం కన్నా పెంచేసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిల జీతాలు, భత్యాలను ఇబ్బడిముబ్బడిగా పెంచుకున్నారు. కార్లు, విమాన ప్రయాణాలు అన్నీ ప్రజల డబ్బుతోనే ఎంజాయ్ చేస్తున్నారు. అధికారంలోకి రాగానే కోట్లు వెచ్చించి బంగళాలు కట్టుకుంటున్నారు. ప్రాజెకట్‌ఉల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారు. కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారు. కానీ వీటివలల్ల ప్రజలకు మిగిలింది సున్నా. తెలివి ఉండి కాస్తా చదువుకున్న వారంతా విదేశాలకు వెళ్లిపోతున్నారు. ఇక్కడే ఉన్నవారు తిండికి లేక, ఉద్యోగం రాక, కూలీ దొరక్క అల్లాడిపోతున్నారు. చదువుకున్న వారి పరిస్తితి మరీ దయనీయంగా ఉంది. బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాత పెద్ద ఎత్తున పరిశ్రలమ స్థాపన లాంటివి జరగడం లేదు. ఉన్న పరిశ్రమలను మూసేస్తున్నారు. ఇలాంటివన్నీ కూడా నిరుద్యోగ, చదువుకున్న యువతలో అసహనం పెంచుతోంది. సర్ ప్రక్రియ లాంటిదే తీసుకుంటే చాలా క్లిష్టంగా ఉంది. చదువుకున్న వారే ఈ ప్రక్రియలో పాల్గొనడం కష్టంగా ఉంది. దేశంలో మోసాలు, దగాలు, రకరకాల ఆన్‌లైన్ మోసాలు పెరిగాయి. చట్టాలు ఉన్నా, ఉన్నవాడికే చుట్టంగా మారాయి. ప్రధాని మోడీ ప్రజలతో మమేకం అయి వుంటే ఇవన్నీ తెలిసేవి. కానీ మోడీ పార్లమెంటుకు రావడం తక్కువే. అక్కడ చర్చలో పాల్గొనడం కూడా తక్కువే. గతంలోలాగా ఇప్పుడు పార్లమెంటులో చర్చలకు అవకాశం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా నియంతృత్వ ధోరణులను వ్యతిరేకించే వారంతా రోడ్డెక్కుతున్నారు. ఆక్రమిత కాశ్మీర్ కావచ్చు, అర్జెంటీనా కావచ్చు... ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలకు దిగుతున్నారు. సమస్య చిన్నదే అని మనం అనుకుంటే సరిపోదని గుర్తించాలి. ఎందుకంటే అంతరాంతరాల్లో దాగివున్న ఆందోళనలకు, ఆగ్రహానికి ప్రతిరూపమే కాక్రోచ్ ఉద్యమం. గనులు, భూములు, ఫ్యాక్టరీల మీద ఆధిపత్యం ఉన్నవాళ్లంతా అధికారంలో ఉంటున్నారు. ఆ సంపదపై ఆధిపత్యాన్ని కొనసాగించటానికి అధికారం అడ్డం పెట్టుకుంటున్నారు. ఇలాంటి సమయాల్లో సోషల్ మీడియా ప్రజాగ్రహాన్ని కొంతమేరకు కదిలించేలా చేయగలుగుతోంది. కోట్లాది గొంతుకలను ఏకం చేస్తోంది. గతంలో ఎప్పుడూ ఇంతటి వైవిధ్య, విశాల వేదిక ప్రజలకు అందుబాటులో లేదు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించలేని పరిస్థితిని సృష్టించిన తర్వాత సోషల్ మీడియానే జననాడిగా మారుతోంది. అసమ్మతులకూ, అసంతృప్తులకూ వేదికగా మారక తప్పటంలేదు. టీవీలూ, పత్రికలూ అధికార పార్టీలకు బాకాలుగా మారిన ప్రస్తుత ప్రపంచంలో సోషల్ మీడియా ప్రజలను ఏకతాటిపైకి తెస్తోంది. అన్ని దేశాల్లోనూ యువత సోషల్ మీడియానే ఆసరాగా చేసుకుని ప్రభుత్వాలను ప్రశ్నించటం మొదలు పెట్టారు. పాలకులు చేస్తున్న తప్పులపై ఎప్పటికప్పుడు విమర్శలు చేస్తున్నారు. జవాబుదారీతనం కోసం డిమాండు చేస్తున్నారు. అలా చేయడంలో భాగంగానే నీట్‌లో జరిగిన అవకతవకలకు బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిగిపోవాలని కోరటం ద్వారా కాక్రోచ్ పార్టీ కార్యక్షేత్రంలోకి దిగింది. పనీపాటాలేని కొందరు యువత సోషల్‌మీడియా ద్వారా అనవసరంగా యాగీ చేస్తున్నారనీ, సమాజ జీవనానికి వారు బొద్దింకలుగా మారారని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యలు చేసినట్లుగా వచ్చిన వార్తలు దావానలంగా మారి ఒక ఉ ద్యమరూపాన్ని సంతరించుకోవటం యాదృచ్ఛికం కాదు. ఇది ఓక ప్రేరణ మాత్రమే. ప్రతిపక్షాలు కూడా విశ్వసనీయత కోల్పోవడంతో యువత ఇక తామే కార్యక్షేత్రంలోకి దిగడం అన్నది కాక్రోచ్ పార్టీని చూస్తే అర్థం అవుతోంది. నైతిక బాధ్యతే లేకపోతే ప్రజాస్వామ్యానికి విలువే లేదు. ప్రజాస్వామ్యం,జవాబుదారీతనం కోసమే యువత వీధులకు ఎక్కింది. 2011 నాటి అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం, శ్రీలంకలో ఆర్థిక సంక్షోభానికి వ్యతిరేకంగా సాగిన నిరసనలు, బంగ్లాదేశ్ విద్యార్థుల ఆందోళనలు, నేపాల్‌లో తిరుగు బాటు, కెన్యాలో జెన్‌జీ ఉ ద్యమం లాంటివన్నీ సోషల్ మీడియానే అధికంగా ఉపయోగించుకున్నాయి. పాలకుల అపసవ్య విధానాలపై ప్రశ్నలు తలెత్తగానే స్పందించి ఉంటే సమస్యలు రావు. బొద్దింకలు ఎన్ని మందుల కొట్టినా, పుట్టుకుని వస్తూనే ఉంటాయి. పరిష్కారం చూపనంతవరకు సమస్యలు పుడుతంటాయి. యువత పాలకులను ప్రశ్నిస్తూనే ఉంటుంది. పాలకుల ఆలోచనా విధానం మారాలి. దేశం కోసం అసవర మైన పనులనే చేయాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది. మాటలతో ఎంతోకాలం మభ్య పెట్టలేమని గుర్తిస్తే, బొద్దింకల బాధా ఉండదు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటు

మొదటిపేజీ తరువాయి..

ఆసుపత్రికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఆయన హార్ట్ ఫంక్షనింగ్ నియంత్రణలో ఉందని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించారు. వైద్య పరీక్షల్లో ఆయనకు లంగ్స్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించినట్లు డాక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై వస్తున్న వదంతులను నమ్మవద్దని వైద్యులు, కుటుంబ సభ్యులు కోరారు. అంతకుముందు ఆయన పరిస్థితి విషమంగా ఉందన్న వార్తలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు తదితర నాయకులు వరంగల్ బయల్దేరి వెళ్లారు. పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకైన పాత్ర పోషించిన ఆయనకు పార్టీ శ్రేణుల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించడంతో అభిమానులు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని పార్టీ నాయకులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

హనుమకొండ రోహిణి ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ మమతా రెడ్డి వైద్య బృందంతో కలిసి నిర్విరామంగా శ్రమించి, రికార్డు స్థాయిలో 9 సార్లు సీపీఆర్ చేసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రాణదానం చేశారు. 9వ సారి సీపీఆర్ ఫలించి గుండె మళ్లీ కొట్టుకోవడంతో.. ఈ మెడికల్ మిరాకిల్ చేసిన డాక్టర్ మమతపై నాయకులు అభినందనల వర్షం కురిపించారు. మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు స్పందించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం స్థిరంగానే ఉందని, కానీ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్తగా హైదరాబాద్‌కు తరలిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు.

## నేటి సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీలు!

మొదటిపేజీ తరువాయి..

నినాదంతో ఈ కార్యక్రమాన్ని సీజేపీ ప్రకటించింది. సీజేపీ ప్రకారం, మద్దతుదారులు ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమావేశమై, విద్యార్థుల డిమాండ్లను బిగ్గరగా చదివి, ఒక్కొక్కరూ ఒక క్యాండిల్ వెలిగించి నిశ్శబ్దంగా మార్చ్ చేయాలి. “సమావేశమై సంఘటితం కండి, డిమాండ్లను చదివి వినిపించండి, మీ కొవ్వొత్తులను వెలిగించండి” అని పోస్టర్‌లో సూచించింది. విద్యార్థి సంఘాలు, సివిల్ సొసైటీ సంస్థలూ.. అనుమతులు తీసుకొని లాజిస్టిక్స్ నిర్వహించాలని కోరారు. , క్యాంపెయిన్ మెటీరియల్, మెమొరాండం టెంప్లేట్.. సంస్థ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ది ఎకనామిక్ టైమ్స్ రిపోర్ట్ చేసింది. జులై 20న జరిగిన ‘సంసద్ చలో’ మార్చ్ సమయంలో పోలీసులు విద్యార్థులపై దాడులు చెయ్యడం, లాఠీ ఛార్జ్ చెయ్యడం, టియర్ గ్యాస్ వాడటం, ఇంకా అనేక అకృత్యాలకు పాల్పడిన ఆరోపణలకు నిరసనగా ఈ క్యాండిల్ మార్చ్ జరుగుతోంది. ఢిల్లీ పోలీసు సోర్సుల ప్రకారం ఆ కార్యక్రమంలో 130 మంది పోలీసు సిబ్బంది, 65 మంది విద్యార్థులు గాయపడ్డారు. 15 కేసులు నమోదయ్యాయి. పోలీసుల దాడుల్లో కొంతమంది విద్యార్థుల తలలు కూడా పగిలాయి. సీజేపీ ఈ ఘటనలను “పోలీస్ బ్రూటాలిటీ”గా వర్ణించి, బాధితులకు సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చింది.

## పార్లమెంటును కుదిపేయనున్న నీట్ ఆందోళనలు

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నించారు రాహుల్ గాంధీ. ప్రాణాంతక ఆయుధాలు ప్రయోగించడానికి ఎవరు అనుమతించారు అంటూ పలు ప్రశ్నలు సంధించారు. సో, ఈ లేఖను చూస్తుంటే.. సోమవారం నాటి సెషన్స్‌లోనూ ఇదే టాపిక్ ఉండొచ్చని తెలుస్తోంది.

సోమవారం నాడు లోక్‌సభ ముందుకు ‘పబ్లిక్ పరీక్షల అక్రమాల నిరోధక సవరణ బిల్లు-2026 రాబోతోంది. గత చట్టానికి మెరుగులు దిద్దుతూ తెస్తున్న ఈ సవరణ బిల్లు నిబంధనలు అత్యంత కఠినంగా ఉన్నాయి. యూపీఎస్సీ, ఎస్‌ఎస్‌సీ, రైల్వేస్, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ పరీక్షలతో పాటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నీట్ , జేఈఈ, క్యూసెట్ వంటి అన్ని కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షలకు ఇది వర్తిస్తుంది. ప్రశ్నాపత్రాలు లేదా ఆన్సర్ కీలను లీక్ చేయడం, పరీక్షా కేంద్రాలలో ఇతరులకు అనధికారికంగా సహాయం చేయడం, ఓఎంఆర్ షీట్లతో ట్యాంపరింగ్ చేయడం, నకిలీ వెబ్‌సైట్లు లేదా అడ్మిట్ కార్డులను సృష్టించడం వంటి 15 రకాల చర్యలను అక్రమాలుగా ఈ చట్టం పరిధిలోకి తెస్తున్నారు. అయితే.. పరీక్షలు రాసే అభ్యర్థులు, విద్యార్థులను శిక్షల పరిధి నుంచి మినహాయించారు. కేవలం వ్యవస్థీకృత ముఠాలు, అసాంఘిక శక్తులు, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలకే ఈ చట్టం వర్తిస్తుంది. కాపీయింగ్, ప్రాక్సీ అభ్యర్థుల ద్వారా పరీక్షలు రాయించడం వంటి అక్రమాలకు పాల్పడితే ఇప్పటి వరకు ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించేవారు. ఇకపై పదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. దీంతో పాటు 50 లక్షల వరకు జరిమానా ఉంటుంది. ప్రశ్నాపత్రాల లీకేజీలు, వ్యవస్థీకృత అక్రమాలకు పాల్పడే పెద్ద ముఠాలు, లీక్ గ్యాంగ్‌ల నుంచి గరిష్టంగా 10 కోట్ల రూపాయల వరకు భారీ జరిమానా వసూలు చేయనున్నారు. అంతేకాదు, కేసు నమోదైన 2 నెలల్లోనే దర్యాప్తు పూర్తి చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా 3 నెలల్లోపే తుది తీర్పు వచ్చేలా సత్వర న్యాయం అందించే నిబంధనలను ఈ బిల్లులో పొందుపరిచారు. అయితే.. ఈ కీలక బిల్లును ప్రవేశపెడుతున్న సమయంలో ప్రతిపక్షాలు ఎలా రెస్పాండ్ అవుతాయో చూడాలి. ఒకవైపు హోంమంత్రి జవాబుదారీతనంపై ప్రతిపక్షాల నిలదీత.. మరోవైపు పేపర్ లీక్ ముఠాలపై ఉక్కుపాదం మోపేలా సరికొత్త బిల్లు రూపకల్పన.. ఈ రెండు విభిన్న పరిణామాల నడుమ సోమవారం నాటి పార్లమెంట్ సమావేశాలు కేవలం సజావుగా సాగడమే కాదు, దేశ రాజకీయాల్లో అత్యంత వాడీవేడి చర్చలకు వేదిక కాబోతున్నాయి.

# రూ.25తో కొమురవెల్లికి..

మొదటిపేజీ తరువాయి..

కొనియాడారు. రెండేళ్లలోనే రైల్వే స్టేషన్ నిర్మాణం పూర్తి చేసుకుని.. ప్రారంభించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను మల్లన్న భక్తులకు అంకితం చేస్తున్నామన్నారు. హైదరాబాద్ నుంచి కొమరవెల్లికి వచ్చే భక్తులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని.. కేవలం రూ.25తోనే భక్తులు హైదరాబాద్ నుంచి కొమురవెల్లి ఆలయానికి చేరుకోవచ్చని తెలిపారు. ఈ ప్రత్యేక ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఎంపీలు లక్ష్మణ్, రఘునందన్ రావు, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి తదితర స్థానిక ప్రజాప్రతినిధులు, రైల్వే ఉన్నతాధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్టేషన్‌లో ప్రయాణికుల కోసం విశాలమైన హై లెవెల్ ప్లాట్‌ఫారమ్, ప్రయాణికులు వేచి ఉండే గది, స్వచ్ఛమైన తాగునీటి వసతులు లాంటి ఎన్నో ఆధునిక సౌకర్యాలను ప్రత్యేకంగా కల్పించారు. ఇప్పటివరకు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల నుంచి వచ్చే భక్తులు రోడ్డు మార్గంలో బస్సులు, ప్రైవేటు వాహనాల ద్వారా కొమురవెల్లికి చేరుకునేవారు. హైదరాబాద్ నుంచి 110 కిలోమీటర్లు, కరీంనగర్ నుంచి 90 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. రాజీవ్ రహదారిపై బస్సు దిగి మళ్లీ గుడికి చేరుకోవడానికి గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు నేరుగా రైలు దిగి సులభంగా దర్శనానికి వెళ్లవచ్చు. ఈ స్టేషన్ వల్ల చేర్యాల, మద్దూరు, ధూళిమిట్ట మండలాల ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుంది. ప్రతిరోజూ చదువుకోసం వెళ్లే విద్యార్థులు, చిన్న వ్యాపారులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం ఆర్టీసీ బస్సులు లేదా ప్రైవేటు వాహనాల్లో ప్రయాణిస్తే హైదరాబాద్ నుంచి ఒకరికి 100 నుంచి 200 రూపాయల వరకు ఖర్చు అవుతోంది. కరీంనగర్ నుంచి వస్తే 100 నుంచి 150 రూపాయల వరకు అవుతుంది. అదే రైలు ప్రయాణం అయితే ఈ ఖర్చులు దాదాపు సగానికి తగ్గిపోతాయి. సామాన్యులకు ఇది ఆర్థికంగా చాలా పెద్ద ఉపశమనం అని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి సిద్దిపేట మధ్య నడుస్తున్న నాలుగు డెమూ రైళ్లు ప్రతిరోజూ కొమురవెల్లి స్టేషన్‌లో ఆగుతాయి. సిద్దిపేట నుంచి సికింద్రాబాద్ వెళ్లే రైలు నెంబర్ 77654 (బుధవారం మినహా) మధ్యాహ్నం 2:38 గంటలకు, రైలు నెంబర్ 77656 (గురువారం మినహా) ఉదయం 6:45 గంటలకు వస్తాయి. సికింద్రాబాద్ నుంచి సిద్దిపేట వెళ్లే రైలు నెంబర్ 77653 (బుధవారం మినహా) మధ్యాహ్నం 12:44 గంటలకు, రైలు నెంబర్ 77655 ప్రతిరోజూ రాత్రి 8:04 గంటలకు కొమురవెల్లికి చేరుకుంటాయి.

# ప్రక్షాళన షురూ..

మొదటిపేజీ తరువాయి..

విచారణ కోసం ప్రభుత్వం ఇప్పటికే ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. తప్పు చేసిన వారికి కఠిన శిక్షలు పడేలా సోమవారం పార్లమెంటులో కొత్త చట్టాన్ని కూడా తీసుకురాబోతున్నట్లు మోదీ వెల్లడించారు.కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా భవిష్యత్తులో జరిగే ప్రవేశ పరీక్షలన్నింటినీ అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ముఖ్యంగా టెక్నాలజీ సాయంతో ప్రశ్నపత్రాల భద్రతను పెంచడంతో పాటు అక్రమాలకు పాల్పడే వ్యవస్థీకృత ముఠాలకు చెక్ పెట్టేలా ఈ కమిటీ సూచనలు ఉండనున్నాయి. వీలైనంత త్వరగా ఈ సంస్కరణలను క్షేత్రస్థాయిలో అమలు చేసి, పరీక్షల విధానంపై ప్రజల్లో మళ్లీ పూర్తి నమ్మకం తీసుకొచ్చే దిశగా కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది.

మరోవైపు నీట్ పేపర్ లీకేజీ వివాదం, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో గత వారం పూర్తిగా వాయిదా పడిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం తిరిగి ప్రారంభం కానున్నాయి. సభలో ప్రభుత్వం అత్యంత కఠినమైన ‘పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు-2026’ను ప్రధానంగా ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లు ప్రకారం పరీక్షా పత్రాల లీకేజీకి పాల్పడితే 5 నుంచి 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.50 లక్షల భారీ జరిమానా విధిస్తారు. అదే వ్యవస్థీకృత నేరాలకు పాల్పడితే కనీసం 7 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధిస్తారు. పోలీసుల దర్యాప్తును రెండు నెలల్లో కచ్చితంగా పూర్తి చేయాలి. అలాగే రాష్ట్రాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి, ఛార్జిషీట్ దాఖలైన మూడు నెలల్లోనే విచారణ పూర్తి చేసేలా నిబంధనలు తెస్తున్నారు. వీటితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 34 నుంచి 38కి పెంచే ఉద్దేశంతో తెచ్చిన మరో కీలక సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. వారం రోజుల ఆందోళనల తర్వాత, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ బిల్లులను ఆమోదింపజేసుకోవాలని కేంద్రం భావిస్తోంది.

# జూరాలకు పోటెత్తిన వరద

మొదటిపేజీ తరువాయి..

నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండగా, జూరాలకు ఆదివారం రాత్రికి 22,600 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. సోమవారం ఈ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం జూరాల జలాశయంలో నీటి నిల్వ 5.897 టీఎంసీలకు చేరింది. ఎగువ నుంచి ఇదే స్థాయిలో వరద కొనసాగితే, త్వరలోనే శ్రీశైలం ప్రాజెక్టుకు కూడా ప్రవాహం మొదలయ్యే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిన తర్వాతే ఎత్తిపోతల పథకాలకు, కాలువలకు నీటిని అందిస్తామని ప్రాజెక్టు డీఈ నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. మరోవైపు, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని మహాత్మాగాంధీ లిఫ్టు ఇరిగేషన్ (ఎంజీఎల్‌ఐ) ద్వారా సోమవారం నుంచి రిజర్వాయర్లకు నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఇన్‌చార్జి ఈఈ లోకిలాల్ తెలిపారు. సింగోటం, జొన్నలబొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లను నిరంతరాయంగా నింపుతామని, ఈ నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. దేశవ్యాప్తంగా సుమారు 90 శాతం మేర రుతుపవనాలు విస్తరించడంతో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. దాంతో వాతావరణం ఒక్కసారిగా కూల్ కావడంతో సేద తీరుతున్నారు. అయితే వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. రాగల 24 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా మారి, ఒడిశాలోని పారాదీప్, పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ద్వీపాల మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఏపీలోని తీరప్రాంతాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి. బంగాళాఖాతంలోని వాయుగుండం ప్రభావంతో నేడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని అధికారులు తెలిపారు. వాతావరణం ముప్పుగా మారినందున బుధవారం (జులై 29) వరకు మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలో వేటకు వెళ్లరాదని కఠిన హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాకుండా, సముద్రంలో అలల ఉధృతి తీవ్రంగా ఉండే ప్రమాదం ఉన్నందున 7 మీటర్ల కంటే తక్కువ వెడల్పు ఉన్న చిన్న పడవలను వినియోగించడం సురక్షితం కాదని స్పష్టం చేశారు.వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఈ అకస్మాత్తు మార్పుల దృష్ట్యా తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ సూచించింది. అధికారులు స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలు అత్యవసర సహాయం లేదా సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ సూచనలను పాటించాలని కోరారు. హైదరాబాద్ నగరవాసులకు తీవ్ర వాతావరణ హెచ్చరిక జారీ అయింది. నగరంలోని ఉ త్తర, పశ్చిమ ప్రాంతాల్లో అతి భారీ మేఘావృతం మరింత వేగంగా రూపాంతరం చెందుతోంది. దీని ప్రభావంతో ముఖ్యంగా మధ్య, తూర్పు, దక్షిణ హైదరాబాద్ ప్రాంతాల్లో రాత్రి 7:15 గంటల నుంచి అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించారు.



తొలుత పటాన్‌చెరు, లింగంపల్లి, రామచంద్రాపురం (=జ పురం), బచుపల్లి, నిజంపేట్, బీరంచెరువు, మియాపూర్ ప్రాంతాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత క్రమంగా సెర్లింగంపల్లి, నల్లగండ్ల, కొండాపూర్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం ప్రాంతాలకు ఈ వర్షాలు విస్తరించనున్నాయి. నగరంలో వర్ష తీవ్రత క్రమంగా ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించే అవకాశమున్నందున, ప్రయాణికులు మరియు నగర ప్రజలు తమ ప్రయాణాలను, పనులను దానికి తగినట్లుగా ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తం చేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు. మెదక్ జిల్లా అంతటా ఇప్పటికే భారీ వర్షాలు ప్రారంభమవ్వగా, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డిలోని కొన్ని ప్రాంతాలు, సిద్దిపేట జిల్లాలకు విస్తరించనుందని హెచ్చరించారు. నిర్మల్, జగిత్యాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్రమైన వర్షాలు కురుస్తున్నాయి. ఈ తుఫాను మేఘాలు మరింత బలపడి రానున్న గంటల్లో కరీంనగర్, భూపాలపల్లి, వరంగల్ రూరల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను కూడా వర్షాలు ముంచెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## ప్రహ్లాద్ జోషికి సవాళ్లు స్వాగతం!?

మొదటిపేజీ తరువాయి..

ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రధాని తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతం ఆయన ముందు మూడు కీలక సవాళ్లు ఉ న్నాయి. జాతీయస్థాయి పరీక్షల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని నిలబెట్టడం జోషి ముందున్న తక్షణ సవాలు. జాతీయ పోటీ పరీక్షల్లో పారదర్శకత, పూర్తి న్యాయం జరుగుతుందని ఆందోళన చెందుతున్న లక్షలాది మంది అభ్యర్థులకు ఆయన భరోసా ఇవ్వాలి. సీజేపి నేతృత్వంలో ఇటీవల జరిగిన నిరసనల రాజకీయ, సామాజిక ప్రభావాన్ని ఆయన సమర్థవంతంగా నిర్వహించాలి. పరీక్షల రద్దు కారణంగా తీవ్ర మానసిక క్షోభ అనుభవించిన విద్యార్థుల కుటుంబాలకు సున్నితమైన ఉపశమన చర్యలు అమలు చేయాలి. నిర్మాణపరమైన లోపాలను నివారించేందుకు మంత్రిగా జోషి ఎన్టీఏలో పరిపాలనాపరమైన మార్పులు తీసుకురావాలి. సంస్కరణల్లో భాగంగా ఇప్పటికే 47 మంది ఎన్టీఏ అధికారులను తొలగించినట్లు నివేదికలు ఉన్నాయి. భద్రతా ప్రోటోకాల్‌లను కఠినతరం చేయాలి. ప్రాంతీయ పేపర్ లీక్ మాఫియాలపై కఠినమైన శిక్షాత్మక చర్యలు అమలు చేయాలి. కాపీయింగ్ నిరోధక చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూ, పెన్-పేపర్ విధానం నుంచి పటిష్టమైన కంప్యూటర్ ఆధారిత పరీక్ష సిస్టమ్‌ల వైపు 2027 నాటికి భారీ మార్పును ఆయన విజయవంతంగా నిర్వహించాలి. సంక్లిష్టమైన జాతీయ విద్యా విధానాన్ని వివిధ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడాన్ని జోషి కొనసాగించాలి. ఒకవైపు క్లీన్ ఎనర్జీ, వినియోగదారుల వ్యవహారాల శాఖల బాధ్యతలను చూసుకుంటూనే, ఈ సువిశాల విద్యాశాఖను ఆయన నిశితంగా పర్యవేక్షించాల్సి ఉంటుంది. విద్యా సంస్కరణలు త్వరితగతిన అమలు చేసి, రాబోయే రోజుల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పటిష్టమైన వ్యవస్థను తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత కొత్త మంత్రిపై ఉంది.

## దక్షిణ చైనాను తాకిన నౌల్ టైఫూన్

మొదటిపేజీ తరువాయి..

తరలించారు. ఆదివారం ఉదయం 3:50 గంటల సమయంలో గ్వాంగ్‌డాంగ్‌లోని హుయిడాంగ్ కౌంటీ వద్ద నౌల్ తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచాయి. ముందు జాగ్రత్త చర్యగా ఒక్క గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లోనే 7,15,000 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ‘నౌల్’ ఈ ఏడాది చైనాను తాకిన 12వ ఉష్ణమండల తుపాను కాగా, ఈ నెలలో ఇది మూడోది. టైఫూన్ ప్రభావం హాంకాంగ్‌పై తీవ్రంగా పడింది. ఆదివారం ఒక్కరోజే హాంకాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సుమారు 350



విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతో దాదాపు 2,000 మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టులోనే చిక్కుకుపోయారు. గ్వాంగ్‌డాంగ్‌లో రైలు సర్వీసులను కూడా పూర్తిగా నిలిపివేశారు. హాంకాంగ్‌లో ఈదురుగాలులకు పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. ఒక ఎత్తైన భవనానికి ఉన్న పరంజా (స్కాఫోల్డింగ్) కూలిపోగా, దాదాపు 9 మంది గాయపడినట్లు ప్రాథమిక సమాచారం. ప్రస్తుతం ఈ టైఫూన్ తీరం దాటి భూభాగంలోకి ప్రవేశించి క్రమంగా బలహీనపడిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అయినప్పటికీ, దీని ప్రభావంతో ఫుజియాన్, జియాంగ్సీ, హునాన్ వంటి దక్షిణ చైనాలోని పలు ప్రావిన్సులలో మంగళవారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో చైనా ప్రభుత్వం ఆకస్మిక వరదలపై అత్యున్నత స్థాయి హెచ్చరికలు (రెడ్ అలర్ట్) జారీ చేసింది. పర్వత ప్రాంతాలు, నదులు, లోయల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కొరియన్ భాషలో ‘నౌల్’ అంటే ‘సూర్యోదయం లేదా సూర్యాస్తమయం వెలుగు’ అని అర్థం.

## రికార్డు సృష్టించిన మీరాబాయి చాను!

మొదటిపేజీ తరువాయి..

అద్భుత ప్రదర్శనతో పసిడి పతకం కైవసం చేసుకుంది. స్నాచ్‌లో 85 కిలోలు ఎత్తిన ఆమె, క్లీన్ అండ్ జెర్క్‌లో 105 కిలోల బరువు ఎత్తి సరికొత్త కామన్వెల్త్ రికార్డు సృష్టించింది. మొత్తం 190 కిలోల బరువును సునాయాసంగా ఎత్తి మీరాబాయి ప్రత్యర్థులను చిత్తు చేసింది. ఈ అపూర్వ విజయంతో దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అంతర్జాతీయ వేదికపై ఆమె మరోసారి దేశ కీర్తి పతాకాన్ని సగర్వంగా ఎగురవేసి అందరికీ ఆదర్శంగా నిలిచింది.



## ‘డౌన్ సిండ్రమ్ ‘బాలుడికి కొత్త జీవితం ప్రసాదించిన వైద్యులు



**నేరడిగొండ, జులై 26 (ప్రజాజ్యోతి) :** పుట్టుకతోనే తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ ఐదేళ్ల బాలుడికి నిర్మల్‌లోని స్వప్న హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా చికిత్స అందించి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. నేరడిగొండ మండలం బోరిగాం గ్రామానికి చెందిన రవి జాదవ్ కుమారుడు రాంజీ నాయక్ (5) జన్మించినప్పటి నుంచి ‘డౌన్ సిండ్రోమ్’ వ్యాధితో పాటు ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. బాలుడి మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని పలు కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో నిర్మల్‌లోని స్వప్న హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ శశికాంత్‌ను సంప్రదించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన డాక్టర్ శశికాంత్, ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవసరమైన శస్త్రచికిత్సలు, వైద్య చికిత్సలు అందించారు. వైద్యుల కృషిఫలితంగా బాలుడి ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడింది. డాక్టర్ శశికాంత్‌కు రుణపడి ఉంటాం: తండ్రి రవి జాదవ్ లక్షల రూపాయలు ఖర్చు చేసినా నయం కాని వ్యాధిని, నిర్మల్‌లోని స్వప్న హాస్పిటల్ వైద్యులు సకాలంలో గుర్తించి చికిత్స అందించడం వల్లే తమ బిడ్డ కోలుకున్నాడని బాలుడి తండ్రి రవి జాదవ్ ఆనందం వ్యక్తం చేశారు. తమ బాబు ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచిన డాక్టర్ శశికాంత్‌తో పాటు ఆసుపత్రి సిబ్బందికి జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

## కార్గిల్ వీరుల త్యాగం చిరస్మరణీయం

– ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





**మంచిర్యాల, 26, జులై (ప్రజా జ్యోతి) :** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత మాత కోసం ప్రాణాలను అర్పించిన అమరవీ రుల త్యాగాలను స్మరించుకుంటూ మంచిర్యాల మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలోని బెల్లంపల్లి చౌరస్తా వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన అసాధారణ శౌర్యం, అపార త్యాగం, దేశభక్తి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన కార్గిల్ వీరుల త్యాగాలను దేశ ప్రజలు ఎన్నటికీ మరువరని పేర్కొన్నారు. వారి అచంచలమైన దేశభక్తి, సేవా భావం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకుని సైనికుల త్యాగాలను గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, నాయకులు, మాజీ సైనికులు (ఎక్స్ ఆర్మీ) తదితరులు పాల్గొన్నారు.



# అదిలాబాదులో ఎయిర్ పోర్ట్, ఎయిర్ పోర్స్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

- నిధులు మంజూరు, పనులు ప్రారంభించాలని ఆదేశాలు
- ఫలించిన ఎంపీ, ఎమ్మెల్యేల ప్రయత్నాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26, (ప్రజా జ్యోతి) :** ఇక ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్, ఎయిర్ పోర్స్ నిర్మా ణాలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇటీవల ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం అదిలా బాద్ లో పర్యటించి ఏయిర్ పోర్ట్, ఎయిర్ పోర్స్ ల ఏ ర్పాటుకు అనుకూలమైన వాతావరణం కు సంబంధిం చిన వివరాలను సేకరించి కేంద్ర ప్రభుత్వం కు తమ ని వేదికను సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్ర భుత్వం అదిలాబాద్ లో ఏ యిర్ పోర్ట్, ఏయిర్ పోర్స్ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం వరంగల్ లో విమానాశ్రయం ఏర్పాటుకు ఏర్పాట్లు పూర్తి చేయగా దీంతో పాటుగా ఆ దిలాబాద్ లో కూడా ఎయి ర్ పోర్ట్ నిర్మాణానికి రంగం సిద్ధం చేసింది. ఇక ఏరోప్లేన్ లో కూర్చుని ఆదిలాబాద్ అందాలు చూస్తూ విహరిం చే సమయం ఆసన్నమైంది. అదిలాబాదులో ఎయిర్పోర్ట్, ఎయిర్పోర్స్ శిక్షణ కేంద్రం ఏ ర్పాటు చేసేందుకు ప్రభు త్వం జీవో ఎం ఎ స్ నంబర్ 36ను విడుదల చేసింది. మొత్తం 2009.23 ఎకరాలు భూసేకరణ తో పాటు వివిధ అభివృద్ధి పనుల కోసం 2278.14 కోట్లు మంజూరు చేసింది. వెంటనే భూసేకర ణ పనులు ప్రారం భించాల ని ఆదేశాలు జారీ చేసింది. 9000 ఫీట్ల లాంగ్ రన్ వే తో పాటు ఆదిలాబా ద్ జిల్లా కేంద్రం నుంచి అను కుంట గ్రామం వరకు విశాల మైన రోడ్డు ఏర్పాటు కానుం ది. ఇందుకోసం రూ 35 కోట్లు మంజూరయ్యాయి. హై టెన్ష న్ టవర్ల మళ్లింపు కోసం రూ 310 కోట్లు, ఇరిగేషన్, మిషన్ భగీరథ గ్రిడ్, ఇన్ఫ్రా డివిజన్ పనుల కోసం 320 కోట్లు, ఎలక్ట్రికల్ పోల్స్ ప నుల కోసం 18.75 కోట్లు భూ సేకరణ కోసం రూ 1555.11 కోట్లు మొత్తం రూ 2278.14 కోట్లు మం జూరయ్యాయి. త్వరలో ప నులు ప్రారంభం కానున్నా యి. గత కొంతకాలంగా ఆది లాబాద్ పార్లమెంటు సభ్యు లు గోడం నగేష్, ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఎయిర్పోర్ట్ నిర్మాణం కోసం అహర్నిశలు అడ్డంకులు తొలగించేందుకు కృషి చేస్తూ వస్తున్నారు. ఢిల్లీలో పెద్దలను కలుస్తూ తమదైన రీతిలో తీవ్ర ప్రయత్నాలు జ రిపారు. అంతేకాకుండా రా ష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితం గా మెలుగుతూ ఇక్కడ కూ డా ఎలాంటి ఆటంకాలు కల గకుండా రాష్ట్ర ప్రభుత్వంతో కూడా ఎప్పటికప్పుడు సం ప్రదింపులు జరిపి విజయం సాధించారు. దీంతో జిల్లా ప్ర జలు హర్షవర్ వ్యక్తం చేస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వం త్వ రలో ఈ ఎయిర్ పోర్ట్, ఎయి ర్ పోర్స్ నిర్మాణాలకు శంకు స్థాపనలు కూడా చేసేందుకు సన్నహాలు చేస్తున్నట్లు తెలు స్తోంది. గతంలో కేవలం ఏర్పోర్ట్ నిర్మాణానికి మాత్ర మే ముందుకు వచ్చిన కేంద్ర ప్రభుత్వం సాధ్యసాధ్యాల ను పరిశీలించి ఏయిర్ఫోర్స్ ఏర్పాటుకు కూడా ముందు కు వచ్చింది. అదిలాబాద్ లో విమానాశ్రయం ఏర్పా టు కోసం నిధులు మంజూ రు చేస్తూ జీవో జారీ కావడం తో జిల్లా ప్రజలు హర్షం వ్య క్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వాని కి ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపారు. ప నులను కూడా వేగవంతంగా త్వరలో ప్రారంభించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాల పరిరక్షణే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయం

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- దళితులు ఆర్థికంగా ఎదగాలనే దళితబంధు పథకం పె ట్టింది కేసీఆర్
- దళితబస్తీ పథకంతో దళిత బిడ్డలకు 3 ఎకరాల భూమి యజమనిగా గుర్తింపు ఇ చ్చింది కేసీఆర్
- డా. బాబా సాహెబ్ అంబె ద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**తలమడుగు, జూలై 26, (ప్రజా జ్యోతి) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన, ప రిరక్షణ టిఆర్ఎస్ పార్టీ ధ్యే యమని బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ స్పష్టం చేశారు. తలమడుగు మండలంలోని పల్లి (బి) గ్రామంలో ఏర్పా టు చేసిన భారత రాజ్యాంగ రూపశిల్పి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆ విష్కరణ కార్యక్రమానికి బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై వి గ్రహాన్ని ఆవిష్కరించి ఘ నంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడు తూ, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రా జ్యాంగం దేశ ప్రజల హక్కులకు రక్షణ కవచమని, సా మాజిక న్యాయం, సమాన త్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలు ప్రతి భార తీయుడి జీవితంలో ప్రతి బింబించాలని అన్నారు. తె లంగాణ రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ముఖ్యమం త్రి కేసీఆర్ నాయకత్వంలో దళిత, బడుగు, బలహీన వ ర్గాల అభ్యున్నతికి అనేకసం క్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలో చూపిందని పేర్కొన్నారు. దళిత బిడ్డలు సైతం ఆర్థికంగా బాగుపడాలని ఆనాడు కేసీఆర్ దళితబంధు పథకం అమలుచేసి ఒక్కో లబ్దిదారులకు రూ.10 లక్షలు అందజేశారని, అదేవిధంగా భూములు లేని దళితులకు దళితబస్తీ పథకం ద్వారా 3 ఎకరాల భూమి అందజేశారని గుర్తుచేశారు. నేడు రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే చర్యలు జ రుగుతున్నాయని, అలాం టి పరిస్థితుల్లో అంబేద్కర్ బోధనలు మరింత అవసర మని అన్నారు. సమాజంలో ప్రతి వర్గానికి సమాన అవ కాశాలు కల్పించడమే నిజ మైన అంబేద్కర్‌కు నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మండల నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త రూపు దిద్దుకుంటున్న దుర్గామాత ఆలయ గాలి గోపురం





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26, (ప్రజా జ్యోతి) :**

స్థానిక జిల్లా ఆదిలాబాద్ కేంద్రంలోని దుర్గా నగర్ కాల నీలో శ్రీశ్రీశ్రీ నవశక్తి దుర్గామా త పీఠం వద్ద శ్రీ కిషన్ మహా రాజు ఆధ్వర్యంలో నూత నంగా నిర్మించ బోతున్నటు వంటి గాలి గోపురం ఆదిలా బాద్ పట్టణానికే కాకుండా జిల్లా నలుమూలల,




తెలం గాణ రాష్ట్రంలోనే కనీ విని ఎరుగని రీతిలో కొత్త రూపు దాల్చుకుంటుంది. దీనికి ఆ దివారం శ్రీ కిషన్ మ హారా జు చేతుల మీదుగా భూమి పూజ చేసి శ్రీకారం చుట్టా రు.ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబు రావు, సురేష్ చంద్ర, భక్షి మహా భలేశ్వర్ డాక్టర్. అరుణ్, భక్తులు పాల్గొన్నారు. కిషన్ మహారాజ్ మాట్లాడుతూ ఈ గాలి గోపురం ని ర్మాణంలో భాగంగా అందరు కూడా పాల్గొని తమ వంతు గా విరాళాలు, వస్తు, ధన రూపంలో అందజేసి అమ్మ వారి కృపా కటాక్షానికి పాత్రులు కాగలరని కోరారు.

దీనికి ఖర్చు మొత్తం ఐదు కోట్ల రూపాయలు ఖర్చవు తుందని మహారాజ్ తెలిపారు. ఇందులో భాగంగానే దాతల నుండి విరాళాలుగా వస్తు .ధన రూపంలో కూడా విరాళాలు అందిం చాల్సిందిగా కోరనైనది ఇందులో అ మ్మవారి భక్తులు అందరు కూడా తమ తమకు తోచి నంత విరాళాలు అందించి గాలిగోపురానికి నిర్మాణానికి సహకరించాల్సిందిగా కోరారు.

## నరసిహుని సన్నిధిలో తొలి ఏకాదశి పూజలు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 26, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కడం మండలంలోని ఎలగడప, దిల్దార్ నగర్, సారంగాపూర్ గ్రామాలకు చెందిన అక్క కొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఒద్దిపర్తి వెంకటరమణా చార్యులు స్వామివారికి పవిత్ర గోదావరి జలాలు మరియు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష్మీ ,నారసింహ అష్టోత్తర శతనామ అర్చన, నివేదన మంగళ శాసనం చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొప్పుల లక్ష్మణ్ తో పాటు కమిటీ సభ్యులు, భక్తులు ఖానాపూర్ నిర్మల్ ప్రాంతాలకు చెందిన స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, చైర్మన్ మాట్లాడుతూ రాబోయే శ్రావణమాసంలో ప్రతి శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి విశేష పూజలు నిర్వహించబడతాయని భక్తులు ఇట్టి పూజలలో పాల్గొని లక్ష్మీ నరసింహ స్వామి వారి అఖండ కృపాకటాక్షములు పొంది తరించాలని వారు కోరారు.

## పద్మశాలి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ



**నేరడిగొండ, జూలై 26 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలో పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పద్మశాలి సంఘ సభ్యులు ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించి, నిధుల మంజూరుకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెంట రమణ, మాజీ జడ్పీటీసీ పండరీ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి వ్యాప్తంగా బొగ్గు రవాణా మరింత సమర్థవంతంగా జరిగాలి

- లోడింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా జరిగేలా చూడాలి
- కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సయ్యద్ అబ్దుల్ రెహమాన్



**మంచిర్యాల, 26, జులై (ప్రజాజ్యోతి) :** సింగరేణి వ్యాప్తంగా బొగ్గు రవాణా మరింత సమర్థవంతంగా జరిగేలా లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్––కోల్), ఐఆర్‌టీఎస్ అధికారి సయ్యద్ అబ్దుల్ రెహమాన్ సూచించారు. బొగ్గు రవాణాకు సంబంధించిన రేకుల కేటాయింపు, రేకుల వినియోగం, లోడింగ్ విధానాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టేందుకు ఆదివారం ఆయన సింగరేణి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రీజియన్‌లోని బెల్లంపల్లి ఏరియా గోలేటి సీహెచ్‌పీ, మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సీహెచ్‌పీలను సందర్శించి అక్కడి లోడింగ్ విధానాలను పరిశీలించారు. అనంతరం శ్రీరాంపూర్ ఏరియా సీహెచ్‌పీ సైడింగ్ పాయింట్‌ను సందర్శించిన సయ్యద్ అబ్దుల్ రెహమాన్, రేకుల లోడింగ్ విధానం, బొగ్గు రవాణా ప్రక్రియ, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం అమలవుతున్న లోడింగ్ విధానంపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, భవిష్యత్తులో రేకుల లోడింగ్ మరింత వేగంగా, సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బొగ్గు రవాణాలో సమయపాలనతో పాటు సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచనల మేరకు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సయ్యద్ అబ్దుల్ రెహమాన్‌ను శ్రీరాంపూర్ ఎస్‌వోటూ జీఎం కృష్ణ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ సురేష్, సీహెచ్‌పీ ఇన్‌చార్జి చంద్రలింగం, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్‌లు పూలమొక్క, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ తనిఖీ పర్యటనలో సింగరేణిలో బొగ్గు రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అంశాలపై అధికారులు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతినిధికి వివరాలు అందించారు.





# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా, మార్కెట్ యార్డుల్లో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచే దిశగా కృషి చేయాలి
- నూతన మార్కెట్ కమిటీ రైతుల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శకంగా పనిచేయాలి లి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
- అట్టహాసంగా నూతన మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం









**మంచిర్యాల, 26, జులై (ప్రజాజ్యోతి) :** రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంచిర్యాల ఎమ్మె కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా, మార్కెట్ యార్డుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన నూతన మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రామగిరి బానేష్, వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జాలే రాయలింగు, డైరెక్టర్లు, సభ్యులందరినీ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కొక్కిరాల సురేఖ శాలువాలతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతు సంక్షేమానికి వారధులుగా పనిచేయాలని అన్నారు. రైతులు తమ పంటలకు సరైన ధర పొందేలా మార్కెట్ యార్డుల్లో పారదర్శక వేలం విధానం అమలు చేయాలని, తూకాల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు తాగునీరు, విశ్రాంతి గదులు, గోదాములు, పారిశుద్ధ్య సౌకర్యాలు, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక వసతులను మెరుగుపర్చడంలో నూతన పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టేలా నిజాయితీ, పారదర్శకతతో మార్కెట్ కమిటీ కార్యకలాపాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, రైతు అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని ఎమ్మెల్యే అన్నారు .మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ, రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలిచి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా మార్కెట్ కమిటీ పాలకవర్గం పనిచేయాలని సూచించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా సేవాభావంతో విధులు నిర్వహించి మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, వైస్ చైర్మన్ జాలే రాయలింగు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కొక్కిరాల సురేఖలను గజమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, మార్కెట్ కమిటీ జిల్లా అధికారులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల జిల్లా ఆర్టీఏ సభ్యులు అంకతి శ్రీనివాస్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య––మహేష్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, జిల్లా ఆర్‌జీపీఆర్ఎస్ గడ్డం త్రిమూర్తి, ఆత్మ కమిటీ చైర్మన్ సింగితి మురళి, లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఒడ్డె రాజమౌళి, జిల్లా నాయకులు నాగభూషణం, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు పెంట రజిత, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, రైతులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదివారం కూడా ప్రైవేట్ పాఠశాలల్లో తరగతులు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధం:పి డి ఎస్ యు

అయిజ జూలై 26(ప్రజా జ్యోతి):
అయిజ మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఆదివారం రోజున కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాయని పి డి ఎస్ యు జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు హాలింపాష ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులపై అధిక ఒత్తిడి తీసుకొచ్చే విధంగా ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని,సెలవు రోజైన ఆదివారం






కూడా విద్యార్థులను పాఠశాలలకు రప్పించడం ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో పి డి ఎస్ యు నాయకులు అయిజ మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి,అక్కడ నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘిస్తూ ఆదివారం కూడా తరగతులు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన వారు,విద్యార్థుల హక్కులు,సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సెలవు రోజున వారికి విశ్రాంతి కల్పించాలని సూచిస్తూ విద్యార్థులను వారి ఇళ్లకు పంపించారు.అలాగే పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని కోరారు.మండల,జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి తనిఖీలు నిర్వహించి,నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని హాలింపాష డిమాండ్ చేశారు.ఆదివారం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న పాఠశాలలు లో ఠాగూర్ ప్రైవేట్ పాఠశాల,బ్రైట్ స్టార్ ప్రైవేట్ పాఠశాల,వి.ఆర్.ప్రైవేట్ పాఠశాల లు ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు మునిస్వామి,యునుస్,పవన్,జైశ్వంత్,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నల్లకుంట శివాలయ ప్రారంభోత్సవానికి తనికెళ్ల భరణి రాక

గద్వాల జూలై 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):
గద్వాల పట్టణంలోని నల్లకుంట శివాలయ ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ నటుడు,రచయిత తనికెళ్ల భరణి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ



మేరకు నల్లకుంట శివాలయ కమిటీ ప్రతినిధులు హైదరాబాద్‌కు వెళ్లి తనికెళ్ల భరణిని కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఆహ్వానాన్ని స్వీకరించిన ఆయన,ఆగస్టు నెల 19, 20, 21, 22, 23 తేదీల్లో ఏదో ఒక రోజున తప్పకుండా ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శివాలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్,ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాల్,వెంకట్ రాములు టీచర్,కోశాధికారి శాసనూరు నాగరాజు శెట్టి,సభ్యులు సోనీ వెంకటేష్ తదితరులు పాల్గొని తనికెళ్ల భరణికి ఆహ్వానం అందజేశారు.తనికెళ్ల భరణి రాకతో నల్లకుంట శివాలయ ప్రారంభోత్సవం మరింత ప్రత్యేకంగా నిలవనుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## కావలి మాధవికి పూర్వ విద్యార్థులు 85వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ . మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన కావలి సుదర్శన్ వయసు 43 గత రెండు నెలల కిందట అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతుడికి భార్య మాధవి ఇద్దరు పిల్లల తో



కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తుంది. మృతుడి స్నేహితులు పూర్వ విద్యార్థులు మానవతా దృక్పథంతో 1996 97 పదవ తరగతి జడ్.పి.హెచ్.ఎస్ బొల్లారం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అందరు కలిసి పోగు చేసిన తోటి స్నేహితుడు భార్య మాధవి కి ఆదివారం రోజు 85 వేల రూపాయల నగదు అందజేశారు. పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు భరోసా కల్పించారు. ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులకు మాధవి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వి కృష్ణయ్య, జె, నాగరాజు, వి.గోపాల్, ఎం, లింగం, శివానంద గౌడ్, పి ,భాస్కర్, నిరంజన్ గౌడ్, రాజు చారి, వీ బ్రహ్మం, కే రవి తదితరులు పాల్గొన్నారు.

# సేవల్లో రాజీ లేదు... జీతాల్లో గ్యారెంటీ లేదు!

- మహిళల భద్రతలో ముందుచూపు.. జీతం కోసం నెలలపాటు ఎదురుచూపు!
- మహిళా-శిశు సంక్షేమ శాఖ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సేవలకు విలువేదీ?
- సమయానికి వేతనం రాక కుటుంబాలపై ఆర్థిక భారం!

వనపర్తి ప్రతినిధి, జూలై 26 (ప్రజాజ్యోతి): ఒకవైపు అర్ధరాత్రి వచ్చిన ఫోన్‌కైనా వెంటనే స్పందించాలి... గృహహింసకు గురైన మహిళను ఆదుకోవాలి... ప్రమాదంలో ఉన్న చిన్నారిని రక్షించాలి... పోలీసులతో సమన్వయం చేయాలి... కోర్టుల చుట్టూ తిరగాలి... అవసరమైతే కౌన్సెలింగ్ ఇవ్వాలి... ఇవన్నీ జిల్లా మహిళా-శిశు సంక్షేమ శాఖ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నిత్య విధులు. ఈ సేవలను ప్రజలకు చేరవేయడంలో వీరి పాత్ర అత్యంత కీలకం. కుటుంబ కలహాలు, గృహహింస, బాలికలపై వేధింపులు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మికుల రక్షణ, అనాథ పిల్లల సంరక్షణ, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సహాయక చర్యలు, న్యాయ సహాయం, కౌన్సెలింగ్, మహిళలకు అవగాహన కార్యక్రమాలు వంటి బాధ్యతలను వీరే భుజాన మోస్తున్నారు. సమయం, సెలవు అనే తేడా లేకుండా ఎప్పుడైనా ఫోన్ వస్తే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవడం వీరి విధి. కానీ ప్రజలకు అండగా నిలుస్తున్న ఈ ఉద్యోగులకే సమయానికి జీతాలు అందడం లేదు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మహిళా సంక్షేమ శాఖ కార్యక్రమాల అమలులో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ బాధిత మహిళలు, చిన్నారులకు 24 గంటల పాటు సేవలందిస్తున్న మహిళా-శిశు సంక్షేమ శాఖ (డబ్ల్యూసీడీ) కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నెలల తరబడి



వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సహాయక చర్యల్లో నిరంతరం విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ, సమయానికి జీతాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి దినచర్య పూర్తిగా ప్రజాసేవలతో ముడిపడి ఉంటుంది. వనపర్తి జిల్లా మహిళా-శిశు సంక్షేమ శాఖ పరిధిలో 49 మంది రెగ్యులర్ ఉద్యోగులతో పాటు మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి పథకాల కింద డీసీపీయూ, బాలసదన్, చైల్డ్ హెల్ప్‌లైన్-(1098), చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ), సఖి కేంద్రం-(181), సీనియర్ సిటిజెన్ (14567), డీహెచ్ఈడబ్ల్యూ, ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో 39 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ప్రభుత్వ అధికారుల నుంచి ఉన్నతాధికారి వరకు చెప్పిన పనులన్నీ చేస్తూ, ప్రభుత్వ పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ, వీరి వేతనం అంతంతే ఉన్నది. అయితే ఉద్యోగార్హతను బట్టి నెలకు రూ.12 వేల నుంచి రూ.38 వేల వరకు మాత్రమే వేతనాలు పొందుతున్న వీరికి, అవి కూడా నెలనెలా అందడం లేదని వాపోతున్నారు. ప్రతి నెల సుమారు రూ.11 లక్షల వేతన బిల్లులు విడుదల కావాల్సి ఉండగా, ప్రస్తుతం రెండు నుంచి మూడు నెలలుగా సుమారు రూ.29 లక్షల మేర వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటున్నారు. గతంలో కొన్ని విభాగాల్లో మూడు నుంచి తొమ్మిది నెలల వరకు కూడా జీతాలు ఆలస్యమైన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. వేతనాలు ఆలస్యం కావడంతో ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, కిరాణా ఖర్చులు, విద్యుత్ బిల్లులు, వైద్య ఖర్చులు తీర్చేందుకు అప్పులు చేయాల్సి వస్తోందని ఉద్యోగులు చెబుతున్నారు. ఇప్పటికే తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించాల్సి రావడంతో ఆర్థిక పరిస్థితి మరింత దిగజారుతోందని కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చాలా మంది మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన వారే కావడంతో నెల జీతంపైనే కుటుంబ జీవనం ఆధారపడి ఉందని, జీతాలు ఆలస్యమైతే ఇంటి నిర్వహణ పూర్తిగా దెబ్బతింటోందని చెబుతున్నారు. తక్కువ వేతనంతోనే కుటుంబాలను పోషిస్తున్న తమకు జీతాల జాప్యంతో మరింత భారంగా మారిందని చెబుతున్నారు. ప్రభుత్వ సేవల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ తమ కష్టానికి తగిన గుర్తింపు లేదని ఉద్యోగులు అంటున్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని ఉద్యోగులు అంటున్నారు. కీలక ప్రభుత్వ పథకాల అమలులో తమ సేవలు వినియోగించుకుంటున్నా, కనీస వేతన భద్రత కూడా కల్పించకపోవడం బాధాకరమని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, తమ వేతనాల నుంచి ఈఎస్ఐ, పీఎఫ్ పేరుతో మినహాయింపులు చేస్తున్నప్పటికీ, ఆ మొత్తాలు సంబంధిత ఖాతాల్లో జమ అవుతున్నాయా? లేదంటే ఎక్కడికి వెళ్తున్నాయి? అనే విషయాలపై స్పష్టత లేదని ఉద్యోగులు చెబుతున్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు పూర్తి వివరాలు వెల్లడించాలని, ప్రభుత్వం దీనిపై విచారణ జరిపి పారదర్శకత తీసుకురావాలని కోరుతున్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత తమపై ఉందని, కానీ తమ సమస్యలు చెప్పుకునే పరిస్థితి వచ్చిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు దీనిపై విచారణ జరిపి పారదర్శకత తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయడంతో పాటు ఇకపై ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి ఉద్యోగ హక్కుల అమలులో పూర్తిగా పారదర్శకతతో ఉండాలని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## సంగంబండ రిజర్వాయర్ కు పంపింగ్ ప్రారంభం

-భీమా స్టేజ్ 1 నుండి 660 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన అధికారులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 26 (ప్రజా జ్యోతి):
ఎగువ కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయ



ణపూర్ డ్యాంలలో నీటి నిల్వ గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో శనివారం గేట్లు ఎత్తేశారు. గేట్ల ద్వారా,విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి కృష్ణా నదిలో స్వల్పంగా వరద ప్రవాహం తెలంగాణలోకి ఆదివారం చేరుకుంది. ప్రస్తుతం కృష్ణా నదిలో 22600 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో ఈ సంవత్సరం వర్షాలు లేక వరి సాగు చేసేందుకు అయోమయ పరిస్థితిలో ఉన్న సందర్భంలో కర్ణాటక మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు కృష్ణానదిలో వరద నీరు వస్తుందని ఎదురుచూస్తున్న ఈ ప్రాంత రైతులకు ఆదివారం కృష్ణానదిలో స్వల్పంగా నీరు రావడం చల్లటి తీపి కబురు విన్నట్టు అయింది. నదిలో నీరు రావడంతో నది పరివాహ ప్రాంతాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా నదిలో స్వల్పంగా వరద నీరు రావడంతో చిన్న గోపులాపూర్ భీమా స్టేజ్ 1 నుండి భీమా స్టేజ్ 2కు అంటే సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు నీటి పంపింగ్ ప్రారంభమైంది. సంగంబండ రిజర్వాయర్ కింద వరి సాగు చేసే రైతులు ఇప్పటికే పొలాలను చదును చేసుకొని నారుమడులు పోసుకోవడం జరిగింది. అయితే సరైన వర్షాలు కురవక కృష్ణా నదిలో నీరు రాకపోవడంతో సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కి నీరు వస్తుందో లేదో అని వేసుకున్న నారుమడులు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్న క్రమంలో నారాయణపూర్ డ్యాంకు ఎగువన కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో శనివారం 35000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 10 గేట్ల ద్వారా 35000 క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు. ఎగువ నుంచి కృష్ణా నదిలో స్వల్పంగా వరద ప్రవాహం తెలంగాణలోకి ఆదివారం చేరుకుంది. దీంతో కృష్ణా నదిలో 35000 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నాడంతో డి.ఈ వెంకటరమణ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో చిన్న గోప్లాపూర్ భీమా స్టేజ్ 1 నుండి ఒక మోటార్ ఆన్ చేసి సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మెయిన్ కెనాల్ కాల్వకు 650 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అయితే చిన్న గోప్లాపూర్ భీమా స్టేజ్ 1 విడుదల చేసినటువంటి నీరు రాత్రిలోగా భీమా స్టేజ్ 2 చేరుకునే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో సంగం బండ బాలెన్సింగ్ రిజర్వాయర్ ఆయకట్టు వరి సాగు చేసే రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## పేట చేనేత సహకార సంఘాల్లో భారీ అవకతవకలు

అఖిల పక్షం నాయకులు ఆరోపణ

నారాయణపేట ప్రతినిధి జూలై 26 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘాల్లో భారీ అవకతవకలు జరిగాయంటూ అఖిలపక్ష నాయకులు తీవ్ర ఆరోపణలు. గాంధీనగర్ చేనేత కార్మికుల ఇండ్లకు వెంటనే ఇంటి యాజమాన్యపు హక్కులు కల్పించాలి. నారాయణపేట అంబేద్కర్ భవన్‌లో ఆదివారం రోజు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పట్టణం కార్యదర్శి కెంచి నారాయణ,తెలుదేశం పార్లమెంటరీ కార్యదర్శి రాములు యాదవ్ మాట్లాడారు డీసీఓ ఆడిట్ నివేదికల ప్రకారం హెచ్‌డబ్ల్యూసీఎస్, గాంధీనగర్, లక్ష్మీ సిల్క్స్, సరాఫ్ బజార్, చిన్నజత్రం చేనేత సహకార సంఘాల్లో మొత్తం రూ.51 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఆరోపించారు. టెక్స్‌టైల్ జిల్లా శాఖ అధికారులు, నారాయణపేట పట్టణ సొసైటీల అధ్యక్షులు కుమ్మక్కై అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. గత 20 ఏళ్లుగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యం జరిగిందని, చేనేత కార్మికులు అప్పుల పాలవుతున్నారు,వలసలు వెల్లుతున్నారని, ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన సభ్యుల వారసులకు సభ్యత్వం ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. చేనేత మగ్గాలకు జియో ట్యాగింగ్ ఉన్నప్పటికి ఇతర రాష్ట్రాల నుంచి పవర్‌లూమ్ వస్త్రాలను కొనుగోలు చేసి స్థానికా సొసైటీల ద్వారా స్థానిక చేనేత కార్మికులు తాయారు చేసారని టెస్కోకు అమ్ముతు సొమ్ము చేసుకున్న సహకార సంఘం కార్యవర్గంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు . హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ సంబంధిత సొసైటీలకు ఎన్నికలు నిర్వహించడం సరికాదని అభిప్రాయపడ్డారు. చేనేత సహకార సంఘాల్లో జరిగిన అవినీతి , అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత సొసైటీల లావాదేవీలు, కార్యవర్గాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణపేట పట్టణం లో చేనేత సహకారం వల్ల కార్మికులకు ఎలాంటి ఉపాయోగం లేదని సావుకార్లకే సహకారం అందుతోంది అని విమర్శ చెసారు. చేనేత కార్మికులకు పించన్ గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మాదిరిగా ప్రత్యేకంగా ఇవ్వాలని ,అది 4 వేలకు పింఛను పెంచలన్నారు. అర్హులైన చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. సహజ మరణంకు ప్రభుత్వం 5 లక్షల




రూపాయలు చేనేత చేయూత భీమాలో అక్రమాలు అరికట్టాలన్నారు. సహకార సంఘాల్లో నాయకుల అక్రమాలు అధికారుల అవినీతి కార్మిక సమస్యలపై సోమవారం రోజు జిల్లా కలెక్టర్ గారికి అఖిల పక్షం పార్టీల ఆద్వర్యం పిర్యాదు చేయబోతున్నామన్నారు . ఈ సమావేశంలో తెలుగుదేశం పార్లమెంటరీ మాజీ కార్యదర్శులు రాఘవ నాయుడు కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు తుల్జారాం, సిపిఎం పట్టణ కార్యదర్శి కే కాశప్ప , సిపిఎం సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ సోఫీ మజా హుస్సేన్ , సిపిఎం నాయకులు నరహరి చేనేత కార్మికులు నారాయణ నాగేందర్, శ్రీకాంత్ ,వెంకటేష్ దొడ్డి లక్ష్మణ్, వీరన్న లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్‌తో సత్కరించబడిన వారియర్స్ డిఫెన్స్ అకాడమీ స్థాపకుడు ఆంజనేయులు (ఆర్మీ)

నారాయణపేట ప్రతినిధి జులై 26 (ప్రజా జ్యోతి) బెంగళూరు, ప్రపంచ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్, న్యూఢిల్లీ ఆధ్వతనంలో బెంగళూరులోని గాంధీ భవన్‌లో నిర్వహించిన అవార్డుల ప్రకటనా కార్యక్రమంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు ఆంజనేయులు (ఆర్మీ) కి గౌరవ డాక్టరేట్ పురస్కారం బహుమతిగా అందజేయబడింది. ఆంజనేయులు 2019 నుండి వారియర్స్ డిఫెన్స్ అకాడమీని ప్రారంభించి, ఆర్మీ,




నేవీ, ఎయిర్‌ఫోర్స్, పారామిలిటరీ మరియు పోలీస్ కానిస్టేబుల్స్ వంటి రక్షణ శాఖ ఉద్యోగాల కోసం పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు పూర్తిగా ఉచిత శిక్షణ అందిస్తున్నారు. ఆయన ద్వారా చాలా మంది యువతులు స్వయంప్రతిష్ఠరైన ఉద్యోగాలలో చేరారని సంస్థలు తెలిపాయి. అత్యంత ముఖ్యంగా, నారాయణ పేట జిల్లాలో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయంగా ఉన్నాయి. ప్రతీ గ్రామాన్ని సందర్శించి విద్యను మధ్యలో పెన్చిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రేరణాత్మక సమావేశాలు నిర్వహించడం, రక్షణ శాఖల్లో ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన కల్పించడం ద్వారా యువతలో దేశభక్తి మరియు సంకల్పం పెంపొందించడానికి సహకరించారు. ప్రతి సంవత్సరం నారాయణపేట జిల్లాలో కెరీర్ గైడెన్స్, అవగాహన శిబిరాలు నిర్వహిస్తూ సమాజ సేవతో పాటు దేశ సేవను కూడా తన జీవిత లక్ష్యంగా తీసుకుని పనిచేస్తున్న ఆంజనేయులు చేసిన ప్రత్యేక సేవలను గుర్తిస్తూ ప్రపంచ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆయనను గౌరవ డాక్టరేట్ తో సత్కరించడం పత్రిక విజయం అని స్థాయిలో పేర్కొనబడింది. ఈ సందర్భంగా స్థానిక బృందం, అకాడమీ విద్యార్థులు, కుటుంబసభ్యులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలపి, ఆయనకు మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాలమూరులో తొలి ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్

మహబూబ్‌నగర్, జూలై 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బండ్లగేరి శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి దేవాలయంలో ఆషాఢ శుద్ధ తొలి



ఏకాదశి సందర్భంగా నిర్వహించిన భక్తి ప్రపత్తుల ఊరేగింపులో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం మాట్లాడుతూ, ఆషాఢ ఏకాదశి సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భక్తి, సేవాభావం, సంస్కృతి పరిరక్షణతోనే సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం మరింత బలోపేతమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంబి రాజు, స్థానిక కార్పొరేటర్ కమర్తి ఈశ్వరయ్య, ప్రవీణ్ చింటూ యాదవ్, బుట్ట ఆనంద్, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కారుపోతుల వెంకటయ్యకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



**దేవరుప్పుల జూలై 26, (ప్రజాజ్యోతి) :** దేవరుప్పు లకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులో కారుపోతుల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దావేర అనిల్ కుమార్ ఆదివారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్, రెడ్డి రాజుల రమేష్, బోనగిరి యాకస్వామి, జక్కుల గంగరాజు, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, నడిదే చల్మారెడ్డి, కృష్ణారెడ్డి, రెడ్డి రాజుల ఎల్లప్ప, తోటకూరి రమేష్, గ్రామ యూత్ అధ్యక్షుడు ఆకుల సంతోష్, వల్లపు యాకయ్య, రాసాల ఐలయ్య, పులిగిల్ల సోమ నరసయ్య, పులిగిల్ల ఎల్లయ్య, ఉప్పుల రవి, నీలారపు మహేష్, లొడంగి పాండు, రెడ్డి రాజుల యాకన్న, జోగు మైసయ్య, లొడంగి అశోక్, తోటకూరి సంతోష్, కాసాని వినయ్ తదితరులున్నారు.

### నూతన ఎంపీడీవో శ్రీనివాస్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జగన్నాథ పెల్లి గ్రామ సర్పంచ్ బద్దం సుగుణమ్మ



**రాయపర్తి, జూలై 26 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాథపల్లి గ్రామనికి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా పదోన్నతి పొంది రాయపర్తి మండలంలో బాధ్యతలు చేపట్టి నా తర్వాత ఆదివారం మొదటిసారిగా జగన్నాథపల్లి గ్రామానికి పర్యవేక్షణలో భాగంగా విచ్చేసిన నూతన ఎంపీడీఓ శ్రీనివాస్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ సర్పంచ్ బద్దం సుగుణమ్మ, మండల పంచాయతి అధికారి కూచన. ప్రకాష్, బద్దం వీరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భూక్యా మహేందర్ తదితరులు పాల్గొనారు.

## అవుట్‌డోర్ ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ

### అధ్యక్షునిగా బండారి గిరిప్రసాద్





**పరకాల, జూలై 26, (ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణంలో అవుట్‌డోర్ ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీధర్ హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షునిగా బండారి గిరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బాసాని సుమన్, కోశాధికారిగా గూడెల్లి శివకుమార్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా ఆకుల శ్రీధర్, గౌరవ సలహాదారులుగా బొల్లం రాజన్న, అనంతల మహేష్, పసుల బిక్షపతి, ఉపాధ్యక్షులుగా కనకం రమేష్, బూర కిరణ్, ఆకుల వెంకటేష్, కార్యదర్శిగా క్యాతం రాజు, సహాయ కార్యదర్శిగా మంచికట్ల ప్రభాకర్, ప్రచార కార్యదర్శిగా కౌడగాని అఖిల్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా రమేష్, వంశీ, సాయి కిరణ్ ఎన్నిక కాగా, సభ్యులుగా వినయ్, శ్రీనివాస్, రమేష్, నాగరాజు, బిక్షపతి, విజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీధర్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు సమాజానికి అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంతో పనిచేస్తూ వృత్తి అభివృద్ధితో పాటు సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## వడ్డెర సంఘం హసన్‌పర్తి మండల అధ్యక్షుడిగా వల్లెపు సాంబరాజు



**హసన్‌పర్తి, జులై 26(ప్రజాజ్యోతి) :** తెలంగాణ వడ్డెర సంఘం హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండల సంఘం సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సూర రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మండలంలోని వివిధ గ్రామాల పెద్దలతో చర్చించిన అనంతరం హసన్‌పర్తి మండల వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా వల్లెపు సాంబరాజును, మహిళా అధ్యక్షురాలిగా ఓర్సు మంగమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దండుగుల శ్రీను, బొంత రమేష్, ప్రధాన కార్యదర్శిగా వల్లెపు అయిలయ్య, కోశాధికారిగా వల్లెపు సంపత్, కార్యదర్శులుగా పల్లబోయిన కుమారస్వామి, బొంత రమేష్, సహాయ కార్యదర్శిగా రాపోలు శ్రీరాములు, ప్రచార కార్యదర్శిగా సూరా రాజయ్య, యువజన అధ్యక్షుడిగా కుంచం వినోద్ కుమార్, యువజన ఉపాధ్యక్షుడిగా వల్లెపు రాజేందర్‌లను నియమించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల వడ్డెర సోదరులకు అందుబాటులో ఉండేలా మండల కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంఘం బలోపేతానికి నూతన కమిటీ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు శివరాత్రి రాజమ్మ, జిల్లా అధ్యక్షుడు వల్లెపు సమ్మయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆలకుంట సంధ్య, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు పల్లపు మల్లికార్జున్, జిల్లా కోశాధికారి వల్లెపు సాంబరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు వల్లెపు సుధాకర్, జిల్లా కార్యదర్శి కుంచం రేఖార్జున్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు బొంత లక్ష్మి, జిల్లా సామాజిక మాధ్యమాల సమన్వయకర్త సూర సురేష్, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు బొంత రమేష్, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు గొల్లెన ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి అల్లెపు ప్రశాంత్‌తో పాటు వివిధ గ్రామాల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు

# అధిష్టానం మాటే సుప్రీం





- గ్రూపు రాజకీయాలకు తావులేదు
- ఎస్ఐఆర్‌లో పరకాలకు రాష్ట్రంలో 4వ స్థానం
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల, జూలై 26, (ప్రజా జ్యోతి) :** ఎస్ఐఆర్ ప్రక్రియలో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పరకాల నియోజకవర్గం నాలుగో స్థానం సాధించడం గర్వకారణమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జులు, మండల, పట్టణ, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో కృషి చేసిన క్లస్టర్ ఇన్‌చార్జులు, బీఎల్ఏలను శాలువాలతో సన్మానించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో పరకాల నాలుగో స్థానం సాధించడంలో కృషి చేసిన బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే అభినందించారు. నిబద్ధతతో పనిచేస్తే ఫలితాలు సాధించవచ్చని ఈ విజయమే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తానని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల కంటే రెట్టింపు ఉత్సాహంతో పార్టీ శ్రేణులు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్నారని, అన్ని మండలాల్లో 100 శాతం ప్రక్రియ పూర్తయిందన్నారు. రానున్న ఎన్నికల్లోనూ టీం వర్క్‌తో పనిచేసి పరకాల గడ్డపై మరోసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

పరకాల నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని స్పష్టం చేశారు. అధిష్టానం నిర్ణయమే సుప్రీమని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసేవారే తనతో ఉండాలని, డబ్బు రాజకీయాలకు ప్రాధాన్యం ఇచ్చేవారు దూరంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే ఆదర్శంగా పరకాల ఇందిరా మహిళల డెయిరీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతు సహకార సంఘాలను బలోపేతం చేయడంతో పాటు సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు, సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

# ఫీజుల బకాయి బిజెపి లడాయి పోస్టర్ ఆవిష్కరణ

- పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- ఫీజు రియంబర్స్మెంట్ బిక్ష కాదు విద్యార్థుల హక్కు
- మంచాల సుమన్
- బీజేవైఎం మండల యువ మోర్చా అధ్యక్షులు



**రాయపర్తి జూలై 26 ప్రజా జ్యోతి :** భారతీయ జనతా పార్టీ రాయపర్తి మండల కార్యాలయంలో ఆదివారం బీజేవైఎం యువ మోర్చా మండలం అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ అధ్యక్షతన ఫీజుల బకాయి బిజెపి లడాయి పోస్టర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాయపర్తి మండల అధ్యక్షులు నూనె అనిల్ మరియు పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పెండ్యాల గణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ యొక్క ఫీజుల బకాయి బిజెపి లడాయి పోస్టర్ ఆవిష్కరిచి అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూపెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,ఉ స్కాలర్‌షిప్ సుమారు రూ. 15,000 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్రంలో వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను. అభ్యసించడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలు ఎంతో కీలకమైనవి. అయితే ప్రస్తుతం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కింద సుమారు రూ. 15,000 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడింది.అని అన్నారు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రైవేట్ కళాశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎత్తివేసే కుట్ర జరుగుతోందా అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల ఈ పథకం భవిష్యత్తుపై విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆధారంగా నిలిచిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. నిధుల విడుదలలో జాప్యం కొనసాగితే పథకం భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉందిఅన్నారు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థుల బిక్ష కాదు -- హక్కు

రాజ్యాంగం కల్పించిన విద్య హక్కును అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలు అమలులోకి వచ్చాయి. ఇవి ప్రభుత్వ దయాదాక్షిణ్యాలు కాదు, నిరుపేద విద్యార్థుల విద్యాభ్యాసాన్ని కొనసాగించే హక్కుకు సంబంధించిన సంక్షేమ పథకాలు. కాబట్టి వీటి అమలులో ఆలస్యం చేయడం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుంది అన్నారు

కోర్టు మెట్లు ఎక్కుతున్న ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు

– ఎందుకుఅని అన్నారు

ప్రభుత్వం విడుదల చేయాల్సిన బకాయిలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో అనేక ప్రైవేట్ కళాశాలలు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. అధ్యాపకుల జీతాలు, విద్యా నిర్వహణ, మౌలిక వసతుల నిర్వహణలో సమస్యలు తలెత్తుతున్నాయని వడ్డీకి తెచ్చిన పైసల మిత్తి కట్టలేని పరిస్థితిలలో కళాశాల యాజమాన్యాలు అని పేర్కొంటున్నారు. బకాయిల విడుదల కోసం న్యాయస్థానాలను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడటం ఆందోళన కలిగించే అంశం అన్నారు.

సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల ఆందోళన

– అడ్మిషన్లపై అనిశ్చితి అన్ని అన్న అన్నారు

పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ కారణంగా కొన్ని చోట్ల విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని విద్యార్థులు వాపోతున్నారు. ఉన్నత విద్య, ఉద్యోగాలు లేదా ఇతర కోర్సుల్లో అడ్మిషన్ల కోసం అవసరమైన సర్టిఫికెట్లు సమయానికి అందక 40లక్షల మంది పేద విద్యార్థుల్లో అనేక మంది అయోమయంలో పడుతున్నారు.

**స్కాలర్‌షిప్ విడుదలలో ప్రభుత్వం మొండిచేయి :** స్కాలర్‌షిప్ నిధుల విడుదల ఆలస్యం కావడంతో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు హాస్టల్, పుస్తకాలు, ప్రయాణ ఖర్చులు, ఇతర విద్యా అవసరాలను తీర్చుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమయానికి అందాల్సిన సహాయం ఆలస్యమవడం వారి చదువుపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోంది అన్నారు

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు :**

విద్యార్థుల సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా విద్యా, సంక్షేమ దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని 40 లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ఈ పథకాల అమలుపైనే ఆధారపడి ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులు, కళాశాలల ఆందోళనకు ముగింపు పలకాలి అన్నారు లేనియెడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమ లో మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు. బీజేవైఎం మండల్ కార్యదర్శి జక్కుల సందీప్ యాదవ్. బీజేవైఎం నాయకులు. వెంకటేష్. చందు సిద్ధు. శివనేత్ర. సిద్ధు. తదితరులు పాల్గొన్నారు.

# ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు.. హక్కులు మాత్రం దక్కడం లేదు!





- డి.ఎన్.టి.లకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి
- డి.ఎన్.టి.లకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి
- సంచార జాతులకు న్యాయం చేయాలని డిమాండ్
- కొత్తకొండలో వీరభద్రీయ సంఘం కీలక సమావేశం

**భీమదేవరపల్లి జూలై 26 ప్రజా జ్యోతి :** తెలంగాణ వీరభద్రీయ కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ, జనగామ, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన నాయకులు, సభ్యులు ఆదివారం భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ట్రస్ట్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి తెలంగాణ వీరభద్రీయ కుల జాతీయ కమిటీ అధ్యక్షుడు డా. కర్నె ఉపేంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డినోటిఫైడ్ ట్రైబ్స్ (డి.ఎన్.టి.)లో భాగమైన వీరభద్రీయ సంచార జాతుల సామాజిక, విద్యా, వైద్య, ఆర్థిక అభ్యున్నతే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వీరభద్రీయ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష లేకుండానే గురుకుల పాఠశాలల్లో సీట్లు కేటాయించాలని, నిరుపేద యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించి జామీను లేకుండా ప్రత్యేక బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వీరభద్రీయ కుల సభ్యులకు డి.ఎన్.టి. ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి, ప్రత్యేక డి.ఎన్.టి. గ్రూప్ ఏర్పాటు చేసి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో డి.ఎన్.టి. పరిధిలోని 51 కులాలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ల తరహాలో ప్రత్యేక డి.ఎన్.టి. కమిషన్ ఏర్పాటు చేసి విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంచార జాతులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ తదితర ప్రజాప్రతినిధి పదవుల్లో డి.ఎన్.టి. వర్గాలకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అలాగే నిరుపేద వీరభద్రీయ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, సంచార జాతులకు స్థిర నివాసం, జీవన భద్రత కల్పిస్తూ వారి సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని సమావేశంలో తీర్మానించారు.

## వరుణదేవుడి కరుణ కోసం వరద పాశం చేసిన గ్రామస్తులు





**జనగామ, జూలై 26 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రైతులు నాటిన పత్తి, మొక్కజొన్న పంటలు మొలకెత్తక మరియు మొలకెత్తినా మొక్కలకు నీరు లేక ఎండిపోతుండటంతో ఆందోళన చెందిన తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామస్తులు సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కావటి సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు జలాభిషేకం చేసి, అనంతరం గ్రామ శివారులోని బండపై సంప్రదాయబద్ధంగా వరద పాశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావటి సుధాకర్ మాట్లాడుతూ, "వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాటిన పంటలు మొలకెత్తక రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామదేవతల ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల కష్టాలు తొలగాలని, పంటలు సమృద్ధిగా పండాలని గ్రామస్తులంతా కలిసి వరద పాశం నిర్వహించాం. ప్రకృతి అనుకూలించి ప్రతి రైతు కుటుంబంలో సంతోషం నెలకొనాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్త సాంబరాజు, బుట్టి శ్రీశైలం, కుంభం రమేష్, నీల సంపత్, భాషబోయిన రమేష్, నీల రాజు, రమేష్, మేకల రాజు, అరవింద్, ముత్త బిక్షపతి, బండి సాంబరాజు, శ్రీధర్, అపరాప అరవింద్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కుంజ సూర్యకు జన్మదిన శుభాకాంక్షలు

### శుభాకాంక్షలు తెలిపిన ములుగు మండల అధ్యక్షుడు ముషినెపల్లి కుమార్ గౌడ్



**ములుగు జూలై 26(ప్రజా జ్యోతి) :** మంత్రి సీతక్క తనయుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుంజ సూర్యకు కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ముషినెపల్లి కుమార్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తనయుడు,కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుంజ సూర్య జన్మదిన సందర్భంగా ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముషినెపల్లి కుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ..యువ నాయకుడు కుంజ సూర్య ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి,పార్టీ బలోపేతానికి విశేష కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలు, దీర్ఘాయుష్షు కలగాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచర్ల గ్రామ ఉపసర్పంచ్ మామిడి అశోక్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, ఇంచర్ల గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్ తదితరులు కుంజ సూర్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని పూజలు చేసిన బడే నాగజ్యోతి





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** నర్సం పేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిన వెంటనే బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ములుగు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి భద్రకాళి దేవాలయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని పూజలు నిర్వహించారు.అనంతరం వైద్యులను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావు (కేటిఆర్),మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నేతలతో కలిసి పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా మాజీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ,మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులను కోరారు.త్వరగా కోలుకుని ప్రజాసేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

# తొమ్మిది సార్లు సీపీఆర్ చేసి ప్రాణం నిలబెట్టిన వైద్య బృందం

### డాక్టర్ మమతా రెడ్డి సేవలకు సర్వత్రా ప్రశంసలు



**నర్సంపేట జులై 26 (ప్రజా జ్యోతి) :**

నర్సంపేట ప్రాణాలను కాపాడటం ప్రతి వైద్యుడి బాధ్యత.అయితే అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆశను వదలకుండా చివరి క్షణం వరకు పోరాడి ఒక ప్రాణాన్ని నిలబెట్టడం వైద్య వృత్తికి నిజమైన నిర్వచనం. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర గుండెపోటు రావడంతో పరి స్థితి అత్యంత విషమంగా మారింది. ఆ సమయంలో డాక్టర్ మమతా రెడ్డి తన వైద్య బృందంతో కలిసి అసాధారణ సేవాభావం, అంకితభావంతో చికిత్స అందించారు. గుండె స్పందన నిలిచిపోయిన ప్రతిసారీ వెనుకడుగు వేయకుండా మొత్తం తొమ్మిది సార్లు సీపీఆర్ నిర్వహించి, చివరకు గుండె స్పందనను పునరుద్ధరించడంలో విజ యం సాధించారు. వైద్యరంగంలో అరుదుగా కనిపించే ఈ ఘటనను పలువురు వైద్య నిపుణులు, ప్రజలు విశేషంగా అభినందిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తి, నైపుణ్యం,పట్టుదల,సేవాభావం ఉంటే ప్రాణాలను కాపాడవచ్చని డాక్టర్ మమతా రెడ్డి బృందం మరోసారి నిరూపించింది. డాక్టర్ మమతా రెడ్డి ఆమె వైద్య బృందం అందించిన సేవలు వైద్య వృత్తి గౌరవాన్ని మరింత పెంచాయని పలువురు కొనియాడుతున్నారు. డాక్టర్ మమతా రెడ్డికి, వారి వైద్య బృందానికి హృదయపూర్వక అభినందనలు. అలాగే,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు.

### ఆపదలో అండగా హామీ

# అమలులో సర్పంచ్ సునిత మహిపాల్

**– వని భూమేష్ కుటుంబానికి అంత్యక్రియల కోసం రూ.6 వేల ఆర్థికసహాయం**



**అందోల్, (ప్రజాజ్యోతి):** గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉంటే గ్రామపంచాయతీ అండగా నిలుస్తుందనే హామీని కన్సాన్‌పల్లి సర్పంచ్ సునిత మహిపాల్ మరోసారి ఆచరణలో చూపించారు. అనారోగ్యంతో అకాల మరణం చెందిన వని భూమేష్ (40) కుటుంబానికి అంత్యక్రియల నిర్వహణ కోసం రూ.6,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునిత మహిపాల్ నాయకులు వెంకట్‌రెడ్డి, కృష్ణ లతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి, గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం తమ బాధ్యత అని, గ్రామంలో ఏ కుటుంబం కష్టాల్లో ఉన్నా తమ వంతు సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. సర్పంచ్ సేవాభావాన్ని పలువురు అభినందించారు.

### జర్నలిస్టులకు ఆగస్టు 3 వరకు

# బస్‌పాస్ గడువు పొడిగింపు

**– టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**



**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 23:** రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పని చేస్తున్న జర్నలిస్టులకు 2026–2028 సంవత్సరాలకు సంబంధించిన అక్రిడిటేషన్ కార్డులు జారీ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నదని ఝఔజీ (×జీఖ) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారికి కార్డుల జారీ ప్రక్రియ వివిధ దశలో ఉన్నదని అన్నారు. ఈ క్రమంలో కోర్టు ఉత్తర్వుల మేరకు అక్రిడిటేషన్ కార్డులపై చెల్లుబాటు వ్యవధిని వచ్చే నెల అంటే ఆగస్టు మూడవ తేదీ వరకు పొడిగించారని చెప్పారు. దానికి అనుగుణంగా.. పాత రాష్ట్ర, జిల్లా పాత్రికేయుల బస్ పాస్‌లన్నింటి చెల్లుబాటు వ్యవధిని 23.07.2026 నుండి 03.08.2026 వరకు (12) రోజులు పొడిగించారని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారితో పాటు ఆర్టీసీ అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయని అన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఉన్నతాధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని బండారు యాదగిరి తెలిపారు.

# ఉరడమ్మ తల్లి బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహణ

**– పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకోగా భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**





**రాయికోడ్ జులై 26 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని గ్రామదేవత ఉరడమ్మ తల్లి బోనాల ఉత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో,అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను సమర్పిస్తూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.డప్పుల చప్పుళ్లు, భక్తుల జైజైధ్వానాల మధ్య పోతురాజులు చేసిన విన్యాసాలు భక్తులను ఎంతగానో అలరించాయి. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బోనాల ఊరేగింపు భక్తి పారవశ్యంలో కొనసాగింది. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొని, భక్తుల సందడి కనిపించింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు అన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై చైతన్య కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఆలయ పరిసరాలు, ఊరేగింపు మార్గాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. భక్తుల సహకారం,పోలీసుల సమన్వయంతో బోనాల ఉత్సవం ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

### నాలుగు గుంటల భూమి సుమారు 20 లక్షల విలువైన

# భూదానం చేసిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల అమరేందర్ రెడ్డి





**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ నిర్మాణానికి ఆత్మకూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల సరళ అమరేందర్ రెడ్డి ఆలయ నిర్మాణానికి నాలుగు గుంటల విలువైన భూమిని ఆలయానికి దానం సుమారు 20 లక్షల విలువైన భూమిని దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలందరూ పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంగమేశ్వరా చారి మాట్లాడుతూ ఎంతో విలువైన భూమిని ఆలయానికి ఇవ్వడం చాలా సంతోషకరమని, వారి కుటుంబ సభ్యులకు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి యొక్క ఆశీర్వాదం ఉండాలని కోరారు. సందర్భంగా ఆత్మకూరు గ్రామ సర్పంచ్ నికిత బింభదర్ చారి మాట్లాడుతూ విలువైన భూమిని ఆలయానికి ఇవ్వడం చాలా గొప్ప విషయం అని, డబ్బు చాలామంది దగ్గర ఉంటుంది కానీ దానం చేసి కొందరిలో ఉంటుందని ఆ కొందరిలో మా ఊరిలోని అమరేందర్ రెడ్డి ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు గురురాజు స్వామి, కల్పగూరి ప్రభు, నాగయ్య స్వామి, రమేష్, వినోద్, మరియు ఆలయ కమిటీ సభ్యులు సంగమేశ్వర్ చారి,బక్కన్న చారి , రాములు చారి,నర్సింలు చారి, సదాశివుడు చారి,వీరన్న చారి, రామచందర్ చారి,నిరంజన్ చారి, భిక్షపతి చారి,అనిల్ చారి పాల్గొన్నారు.

### కసాలలో దక్షిణ ఇండియా సంఘం

# సిఎస్ఐ పాస్టరేట్ వివాహ మహోత్సవం





**హత్నూర 26 జూలై (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని కాసాల గ్రామంలో ఆదివారం నాడు దక్షిణ ఇండియా సంఘం సి ఎస్ ఐ కాసాల పాస్టరేట్ నందు వివాహ మహోత్సవ వేడుకలు ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వివాహ బంధం యొక్క పవిత్రత, దాంపత్య జీవితంలోని పరస్పర ప్రేమ, విశ్వాసం, సహనం, త్యాగం వంటి విలువలను గుర్తు చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న దంపతులను సంఘ సభ్యులు గులాబీ పూలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ వేడుకలను రెవ. బి కాంతారావు గురువులు,కిరణ్మయి అమ్మగారు కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు, మహిళా సంఘ యువజన సభ్యులు అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వివాహం అనేది దేవుడు ఏర్పరచిన పవిత్ర బంధమని, కుటుంబాలు ప్రేమ, ఐక్యత, క్షమాగుణం, పరస్పర గౌరవంతో జీవించినప్పుడే సమాజం బలపడుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం క్రీస్తు బోధనలను ఆచరిస్తూ ఆదర్శవంతమైన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ప్రార్థనలు,ఆశీర్వాదాలు, పూల సత్కారాలు, పరస్పర అభినందనలతో సాగిన ఈ వివాహ దిన మహోత్సవ వేడుకలు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచి, హాజరైన ప్రతి ఒక్కరికి చిరస్మరణీయ అనుభూతిని కలిగించాయి ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు లక్ష్మయ్య, ప్రభాకర్, భాస్కర్, సాగర్, సామెల్, సంసోన్, సుధాకర్, వీరయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగ చిన్నారులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**– సమాజం కూడా బాధ్యతగా వ్యవహరించాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**– సాధన ఫౌండేషన్ ప్రతినిధులతో భేటీ – సంస్థకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ**



**అందోల్, (ప్రజాజ్యోతి):** మానసిక ఎదుగుదల లోపాలతో బాధపడుతున్న చిన్నారుల విషయంలో తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో సాధన ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఇంటెలెక్చువల్లీ ఛాలెంజ్డ్ (సాధన ఫౌండేషన్) ప్రతినిధులు, మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిన్నారులతో మంత్రి ఆప్యాయంగా మమేకమై వారి అభిరుచులు, దైనందిన కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి సరదాగా మాట్లాడి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ప్రోత్సహించారు. చిన్నారుల చిరునవ్వులు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, 1996 నుంచి మానసిక దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక విద్య, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, వృత్తి శిక్షణ, పునరావాస సేవలను అందిస్తున్నామని వివరించారు. సంస్థ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అందించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన మంత్రి అవసరమైన సహకారం అందించి సంస్థకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులను అభినందించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, పిల్లల జీవితంలో తొలి ఐదేళ్లు అత్యంత కీలకమని చెప్పారు. ఈ దశలోనే శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను గుర్తించి సకాలంలో చికిత్స, థెరపీ అందిస్తే వారి భవిష్యత్తును మెరుగుపర్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ లక్ష్యంతోనే తెలంగాణ ప్రభుత్వం 'బాలభరోసా' కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. అంగన్‌వాడీ స్థాయి నుంచే చిన్నారుల్లో ఎదుగుదల లోపాలను గుర్తించి అవసరమైన వైద్య సేవలు, థెరపీ, పునరావాసం అందించేలా చర్యలు తీసుకుంటోందన్నారు. మానసిక ఎదుగుదల లోపాలతో బాధపడుతున్న చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక వ్యవస్థలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

### మనూర్ మండలంలో

# రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 26:** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా మనూర్ మండలంలోని తున్నూర్ మరియు మొగ్దంపూర్ గ్రామాల్లో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు ఆదివారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న ఈ పనుల్లో తున్నూర్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ నిర్మాణం, మొగ్దంపూర్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టనున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రతి గ్రామంలో మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తూ గ్రామాల రూపురేఖలను మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజి రెడ్డి, తున్నూర్, మొగ్దంపూర్ గ్రామాల సర్పంచులు మోహన్ రెడ్డి, సంజీవులు, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



### రూ.10 లక్షలతో భక్తుల

# సౌకర్యార్థం మెట్ల నిర్మాణానికి శంకుస్థాపన



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 26:** మానూర్ మండలం పరిధిలోని ప్రాచీన పుణ్యక్షేత్రమైన బోరంచ గ్రామంలోని శ్రీ సంగమేశ్వర ఆలయం వద్ద నదీ తీరంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించనున్న మెట్ల నిర్మాణ పనులకు ఆదివారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో ఈ మెట్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య సందర్భంగా వేలాది మంది భక్తులు పుణ్యస్నానాల కోసం సంగమేశ్వర ఆలయానికి తరలివస్తుంటారు. భక్తులు సురక్షితంగా నదిలో స్నానాలు ఆచరించేందుకు, అలాగే నదీ తీరంలోని బోటింగ్ ప్లాట్‌ఫారమ్‌ను సులభంగా వినియోగించుకునేలా ఈ మెట్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో శ్రీ సంగమేశ్వర ఆలయాన్ని మరిన్ని నిధులతో ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజీ రెడ్డి, సర్పంచులు దిగంబర్ రెడ్డి, బీరప్ప కురుమ, నారాయణఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధ రెడ్డి, మానూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బోరంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ఎస్ఐఆర్ ప్రక్రియను

# వంద శాతం విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**







**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 26:** ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీఎల్ఏల సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, తెలంగాణ టీజీఐఐసీ ఛైర్మన్ మరియు సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ ఎం.ఏ. ఫహీం పాల్గొని బీఎల్ఏలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తికి మరో వారం రోజుల గడువు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రతి బీఎల్ఏ అత్యంత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. తమ పరిధిలోని ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుని, వారు ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను సంబంధిత బీఎల్ఓలకు సమర్పించారా లేదా అనే విషయాన్ని స్వయంగా నిర్ధారించుకోవాలని తెలిపారు. ఇంకా ఫారాలు సమర్పించని ఓటర్లను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించి వెంటనే ఫారాలను బీఎల్ఓలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగిలిన గడువును పూర్తిస్థాయిలో వినియోగించుకుని నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవగాహన కల్పిస్తూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు, బూత్‌వారీ కార్యాచరణ, బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల నమోదు ప్రక్రియపై విస్తృతంగా చర్చించి పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**- జర్నలిస్టుల కృషి మరువలేనిది**
**- స్వామి వివేకానంద గ్రంథాలయ ఆర్గనైజర్ స్ఫూర్తిగా**



మనోహరాబాద్, జూలై 26 ( ప్రజా జ్యోతి ) స్వామి వివేకానంద సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మనోహరాబాద్ మండల కేంద్రంలోని శుభం గార్డెన్ లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్వామి వివేకానంద గ్రంథాలయంలో చదువుకుని ఉద్యోగాలు సాధించిన వారందరూ పాల్గొనడం జరిగింది. మనోహరాబాద్ స్వామి వివేకానంద గ్రంథాలయంలో చదివి ఒక్కరి ఉద్యోగంతో మొదలై ప్రస్తుతం 50 మంది వరకు వివిధ శాఖలలో ఉద్యోగాలు సాధించడం జరిగింది. స్వామి వివేకానంద సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ గోవర్ధన్ గౌడ్, పోలీస్ వెంకట్ రెడ్డి, సురేష్,నవీన్, అబ్దుల్ నయీమ్, నౌషత్,ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడారు. ఇందులో వివిధ శాఖలలో ఉద్యోగాలు పొందిన వారు గతంలో గ్రంథాలయంలో చదివిన మనోభావాలను వారు జీవితంలో పడిన కష్టాలు ప్రస్తుతం పొందుతున్నా సంతోషాలను వ్యక్తపరిచారు. గ్రంథాలయం వల్లనే మేము ఈరోజు చదువుకుని ఈ స్థాయికి వచ్చామని వారి సంతోషం వ్యక్తం చేశారు.. సుమారు మండలంలో 17 శాఖలలో 50 మంది వరకు గ్రంథాలయం ద్వారా ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. అలాగే గ్రంథాలయం తరఫున ఉద్యోగులు మండలంలోని జర్నలిస్టులను అందరినీ సన్మానించి మేమంటూ అందజేశారు.

### వెనుక గొయ్యి, ముందర నుయ్యి

# చందంగా కొక్కొండ క్రీడా ప్రాంగణం

**- ఈ క్రీడా ప్రాంగణంలో ఏ రోజు క్రీడలు జరగలేదు**
**- ప్రజాధనం వృధా తప్ప పనికొచ్చింది ఏమీ లేదు**




ములుగు, జూలై26(ప్రజా జ్యోతి) బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామ గ్రామాన యువకుల క్రీడా సామర్థ్యాన్ని పెంపొందించడం కోసం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు.అయితే ఈ క్రీడా ప్రాంగణాలు ఏ ఉద్దేశంతో అయితే ఏర్పాటు చేశారో యువకులకు ఆటలు ఆడుకోవడానికి కావలసిన స్థలాన్ని గ్రామ సమీపంలోని ప్రభుత్వ స్థలాల్లో ఎంపిక చేసి ఏర్పాటు చేయాల్సి ఉంది కానీ కొక్కొండ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం మాత్రం వెనక పెద్ద గుంత,చెట్లు,పక్కన శవాలు పూడ్చిన గోరీలు,మరోపక్క మట్టి కుప్పలు ఇవి తప్పితే అందులో ఏనాడు యువకులు ఆటోలో ఆడినట్లు కనిపించట్లేదు.ప్రజాధనం వృధా తప్ప యువకులకు పనికొచ్చిన సందర్భం లేదని,ఇకనైనా అధికారులు క్రీడలకు అనువైన స్థలాన్ని కేటాయించి యువకులకు క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

### నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సకు

# రూ.1 లక్ష ఎల్ఓసీ చెక్కు అందజేత



మిరుదొడ్డి, జూలై 26, (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మిరుదొడ్డి మండల పరిధిలోని పెద్ద చెప్యాల గ్రామానికి చెందిన అరకంటి నరసయ్యకు రూ.1 లక్ష విలువైన ఎల్ఓసీ చెక్కును ఆదివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంజూరు చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ మిరుదొడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో వైద్య సహాయం అందించడంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన ఎల్ఓసీ చెక్కును పెద్ద చెప్యాల గ్రామ సర్పంచ్ కమటం అంకిత నరేష్, గ్రామ అధ్యక్షుడు యాహో శివ, బీఆర్ఎస్ పార్టీ మిరుదొడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేందర్ కలిసి లబ్ధిదారుడు అరకంటి నరసయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### వైద్య రత్న పురస్కార గ్రహీత

# హేమరాజ్ సింగ్‌కు బక్కి వెంకటయ్య ఘన సన్మానం



మిరుదొడ్డి,జూలై 26, (ప్రజాజ్యోతి): వైద్య సేవా రంగంలో విశిష్ట సేవలు అందించి "వైద్య రత్న" పురస్కారాన్ని అందుకున్న దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హేమరాజ్ సింగ్‌ను హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు



అందిస్తూ వైద్య వృత్తికి గౌరవాన్ని తీసుకొస్తున్న డా. హేమరాజ్ సింగ్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. వైద్య రంగంలో ఆయన చూపుతున్న అంకితభావం, సేవా తపనకు గుర్తింపుగా "వైద్య రత్న" పురస్కారం లభించడం రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం డా. హేమరాజ్ సింగ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా స్కూల్ కొండపాకలోనే చేయాలి

కొండపాక జిల్లా 26( ప్రజా జ్యోతి)'- కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు మంచాల కనకరాములు మాట్లాడుతూ, యంగ్ ఇండియా స్కూల్‌ను కొండపాక మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని గత పది రోజులుగా అన్ని వర్గాల ప్రజలతో కలిసి ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. స్థానికంగా స్కూల్ తరలింపుపై ఎలాంటి అధికారిక ఉత్తర్వులు, నోటిఫికేషన్లు లేకపోయినా బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం ధర్నాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ నాయకత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. భావితరాల విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలు కల్పించే యంగ్ ఇండియా స్కూల్‌ను కొండపాకలోనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వాసరి లింగారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సాయిబాబా, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులు ఎవరు?

- గుర్తింపు ప్రమాణాలపై మళ్లీ చర్చ
- ఉద్యమం ఒక్క వర్గానిదే కాదు
- సమాజమంతా చేసిన పోరాటం
- జర్నలిస్టుల నుంచి విద్యార్థుల వరకు అందరి పాత్ర కీలకం
- లాఠీ దెబ్బలు తిన్న సామాన్యులకు గుర్తింపు ఎక్కడ?
- ఉద్యమకారుల ఎంపికలో పారదర్శకత అవసరమె








కొండపాక జూలై 26 (ప్రజా జ్యోతి ):-తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం ఒక్క పార్టీ, ఒక్క నాయకుడు లేదా ఒక్క వర్గం చేసిన పోరాటం కాదు. విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు, మహిళలు, కార్మికులు, న్యాయవాదులు, రచయితలు, కళాకారులు, ప్రజా సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు సహా సమాజంలోని దాదాపు అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో తమవంతు పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో అనేక మంది సామాన్య ప్రజలు పోలీసుల లాఠీచార్జీలను ఎదుర్కొన్నారు. కేసులు ఎదుర్కొన్నారు. అరెస్టులు భరించారు. కొందరు గాయపడ్డారు. మరికొందరు ప్రాణత్యాగాలు కూడా చేశారు. అయితే రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజమైన ఉద్యమకారుల గుర్తింపు విషయంలో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జర్నలిస్టులు ఉద్యమానికి సంబంధించిన వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా తెలియజేయడంలో మీడియా పాత్రను విస్మరించలేమని పలువురు గుర్తుచేస్తున్నారు. అలాంటి పరిస్థితిలో ఉద్యమకారుల గుర్తింపులో జర్నలిస్టులు సహా వివిధ వర్గాల సేవలను ఏ మేరకు పరిగణనలోకి తీసుకుంటున్నారనే అంశంపై చర్చ కొనసాగుతోంది. మరోవైపు, ఉద్యమ సమయంలో ప్రత్యక్షంగా పాల్గొనని కొందరు వ్యక్తులు తర్వాత తమను ఉద్యమకారులుగా ప్రచారం చేసుకుంటూ ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం ముందుకు వస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో నిజంగా లాఠీ దెబ్బలు తిన్న సామాన్యులు, గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యమంలో పాల్గొన్న కార్యకర్తలు గుర్తింపు కోసం ఎదురుచూడాల్సి వస్తోందనే ఆవేదన వ్యక్తమవుతోంది. ఉద్యమకారుల ఎంపికకు స్పష్టమైన ప్రమాణాలు ఏమిటి? ఎలాంటి ఆధారాలను పరిగణనలోకి తీసుకుంటారు? పోలీసు కేసులు, అరెస్టులు, గాయాలు, ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్న రికార్డులు, ప్రజా సంఘాల ధృవీకరణ వంటి అంశాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తారు? అనే ప్రశ్నలకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. తెలంగాణ ఉద్యమం చరిత్రలో ప్రతి వర్గం చేసిన త్యాగం, సేవకు సముచిత గౌరవం లభించాలంటే ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నిజమైన ఉద్యమ స్ఫూర్తిని కాపాడాలంటే రాజకీయాలకు అతీతంగా వాస్తవంగా ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతి విద్యార్థికి

# సహాయం అందేలా ప్రణాళికతో ముందుకు సాగుతాం

**- వంటిమామిడిలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ - రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు సాయి రెడ్డి**



ములుగు,జూలై26 (ప్రజా జ్యోతి ): ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే ప్రతి విద్యార్థికి ఏదోరకంగా సహాయం చేసేలా ప్రణాళికలతో ముందుకు వెళుతున్నట్లు రోటరీ క్లబ్ గజ్వేల్ అధ్యక్షుడు కొక్కొండ సాయి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ములుగు మండల పరిధిలోని వంటిమామిడి పాఠశాలకు చెందిన15 మంది విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశామని, ఇకనుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సమయానికి పాఠశాల చేరుకునేలా సైకిల్ అందచేస్తున్నామని, గత 17 సంవత్సరాలుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు బెంచీలు, స్పోర్ట్స్ సామాగ్రి, ఏకరూప దుస్తులు, బూట్లు పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ చైర్మన్లు కొడాలి చంటి, కరుణాకర్ రెడ్డి, జగదీశ్వర్ క్లబ్ కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారి కరుణాకర్ రెడ్డి,గంగాధర్ పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, క్లబ్ మాజీ అధ్యక్షులు బాబుగౌడ్, శ్రీనివాస్ గౌడ్ సభ్యులు సంతోష్ కుమార్, దుష్యంత్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా గోరింటాకు పండుగ

**- ఆషాఢ మాస ఆచారాలకు నంగునూరులో మహిళల ప్రాధాన్యం**



నంగునూరు, జూలై 26(ప్రజా జ్యోతి):- తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గోరింటాకు పండుగను నంగునూరు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాస ఉత్సవాల సందర్భంగా ఘనంగా నిర్వహించారు. గ్రామీణ సంస్కృతిని తదుపరి తరాలకు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విశేష ఆదరణ పొందింది. గోరింటాకు అనేది కేవలం అందాన్ని పెంచే అలంకరణ మాత్రమే కాదు. అది శుభానికి, సౌభాగ్యానికి, కుటుంబ సౌఖ్యానికి ప్రతీకగా తెలుగు సమాజంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ముఖ్యంగా ఆషాఢ



మాసంలో గోరింటాకు పెట్టుకోవడం అనేది తరతరాలుగా వస్తున్న ఆచారం. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వల్లపురెడ్డి స్వప్న, చౌడుచర్ల మమత, మెతుకు మాధవి, వల్లపురెడ్డి రమ, పప్పు నవనిత, వల్లపురెడ్డి శశికళ, ముత్తయ్యగారి కవిత, తుమ్మకోలు మాధవి తదితరులు కార్యక్రమంలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. ప్రపంచీకరణ ప్రభావంతో గ్రామీణ సంస్కృతులు కనుమరుగయ్యే ప్రమాదం ఉన్న సమయంలో ఇలాంటి కార్యక్రమాలు యువతలో సంప్రదాయాలపై అవగాహన పెంచడమే కాకుండా, సామాజిక బంధాలను బలోపేతం చేస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఆషాఢ మాస ఆధ్యాత్మికత, మహిళల సాంస్కృతిక చైతన్యం, తెలుగు సంప్రదాయాల గొప్పతనాన్ని ఒకే వేదికపై ఆవిష్కరించిన ఈ గోరింటాకు పండుగ గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంది.

# అహంకారం ఓడింది, యువత గెలిచింది

**- మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**

నంగునూర్ జూలై 26 (ప్రజా జ్యోతి):- అహంకారం ఓడింది,యువత గెలిచింది. ప్రజాస్వామ్యం నిలిచిందని మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు ఆదివారం విలేకరుల తో వారు మాట్లాడారు. ఇది దేశ యువతకు, ప్రజాస్వామ్యనికి దక్కిన పెద్ద విజయం అని అన్నారు. విద్యార్థి శక్తిని తక్కువగా అంచనా వేస్తే అధికారం ఎంత పెద్దదైనా సరే కుప్పకూలాల్సిందేనని అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వ వైఫల్యంపై యువత ఇచ్చిన తొలి రాజకీయ తీర్పు అని ప్రకటించారు. విద్యార్థుల ఉద్యమం, కాంగ్రెస్ పార్టీ పోరాటం, ముఖ్యంగా ప్రతిపక్ష నేత హోదాలో రాహుల్ గాంధీ కేంద్రంపై తెచ్చిన నిరంతర ఒత్తిడితోనే కేంద్రం వెనక్కితగ్గాల్సి వచ్చిందన్నారు. ఇది ప్రజాస్వామ్యం సాధించిన విజయం అని, అహంకారం ఓడిపోయిన రోజు అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే నేతల పదవులు పోతాయని, ప్రభుత్వాలు మారుతాయని అన్నారు. దేశ యువతను మోసం చేసిన ప్రతి నిర్ణయానికి అంతిమ తీర్పు ప్రజలదేనని అన్నారు. ప్రజల పక్షాన, విద్యార్థి, యువత భవిష్యత్తు కోసం దేశంలో కాంగ్రెస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.



### నంగునూరులో

# మూడు రోజుల విత్తన మేళా

**రైతులకు నాణ్యమైన విత్తనాల అందుబాటు**

నంగునూరు, జూలై 26(ప్రజా జ్యోతి):- వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నంగునూరు రైతు వేదికలో జూలై 27, 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు విత్తన మేళా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి గీత తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు అనువైన పంటల విత్తన రకాలను అందుబాటులో పెడుతున్నట్లు వెల్లడించారు. ఈ విత్తన మేళాలో చిరుధాన్యాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన విత్తనాల వినియోగం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవడంతో పాటు సాగు వ్యయాలను తగ్గించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభిందనీయం

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి**

గజ్వేల్ జూలై 26 (ప్రజా జ్యోతి): లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు.ఆదివారం గజ్వేల్ అంగడిపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద లయన్ తాటి రాములు కుమారుడు డాక్టర్ తాటి అఖిల్ జన్మదినం సందర్భంగా ఉచిత డయాబెటిక్ శిబిరం ఏర్పాటు చేసి,భక్తులకు పులిహోర పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ సామాజిక సేవలు చేస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని డాక్టర్ అఖిల్ జన్మదినం సందర్భంగా ఉచిత డయాబెటిక్ శిబిరం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం ప్రతి ఒక్కరు సేవా గుణం కలిగి ఉండాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి,లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు డాక్టర్ కుమార స్వామి,గోలి సంతోష్, సుభాష్ చంద్ర బోస్,సంజయ్ గుప్త,గుడాల రాధ కృష్ణ, నంగునూరి సత్యనారాయణ,నేతి శ్రీనివాస్,పార్థసారథి రాజు,రాజారాం, అయిత సత్యనారాయణ, దొంతుల సత్యనారాయణ, రావికంటి చంద్ర శేఖర్,అయిత సత్యనారాయణ,అడిములం నారాయణ,రమేష్,మల్లేశం గౌడ్, టీచర్ సంతోష్,తాటి రాములు,డాక్టర్ అఖిల్ డాక్టర్ సౌమ్య,లయన్స్ క్లబ్ సభ్యులు,ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### స్వచ్ఛ గ్రామమే

# లక్ష్యంగా చెత్తబుట్టల పంపిణీ

**- గ్రామం బాగుంటే ప్రజలు బాగుంటారు**



మనోహరాబాద్, జూలై 26 ప్రజా జ్యోతి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి తడి,పొడి చెత్త సేకరణకు చెత్త బుట్టలు పంపిణీ చేయాలనే ఆదేశాల మేరకు వార్డు సభ్యులు సత్యనారాయణ, సలీం,రత్నమాల, వారి వార్డులో ఆదివారం నాడు సొంత నిధులతో తడిపొడి చెత్త సేకరణకు నాలుగు రకాల చెత్త బుట్టలుపంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రత దృష్టిలో పెట్టుకొని సహకరించాలని కోరారు.వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పరిశుభ్రత పాటిస్తే రోగాల బారిన పడకుండా ఉంటామని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తున్నామని అన్నారు.

## అశువులు బాసిన విద్యార్థుల ఆత్మ శాంతించాలి

అనిల్ కుమార్ యాదవ్






శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి) : ఢిల్లీ వీధుల్లో భారత దేశ యువత, విద్యార్థులు అకుంటిత శక్తితో ఉద్యమించిన తీరు దేశానికి స్ఫూర్తిదాయకం ప్రశ్న పత్రం లీక్ కావడంతో ఒక్కసారిగా విద్యార్థి లోకం కదం తొక్కింది. నష్టపోయిన పలువురు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడగా అందుకు నిరసనగా తోటి విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే విధంగా ప్రాణాలకు తెగించి నిరసన పోరాటాన్ని ఉధృతం చేశారు. ఈ నేపథ్యంలో బాధితులకు అండగా ఉంటూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా దోషులను కాపాడుతూ విద్యార్థుల ప్రాణాలు పోయేలా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్న విద్యార్థులపై పోలీసులు అసభ్యకరంగా వీరుచూపడిన తీరు అందరినీ విస్మయానికి గురిచేసింది. అందుకు నిరసనగా భారత దేశ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సరాసరి ప్రధాన మంత్రి నివాసంపైకి వెళ్లడంతో పేపర్ లీక్ అంశం ఒక్కసారిగా అంతర్జాతీయంగా సంచలనం అయింది.కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయక పరిస్థితిని కల్పించడంలో ఉద్యమం విజయం సాధించింది. ఈ మేరకు అశువులుబాసిన విద్యార్థుల ఆత్మ శాంతి కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పీజేఆర్ స్టేడియం గాంధీ విగ్రహం దగ్గర నుంచి చందానగర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ కొవ్వొత్తులతో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నేతలు ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,ఎంబీసీ చైర్మన్ జైపాల్ తో కలిసి ర్యాలీ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్,కట్ల శేఖర్ రెడ్డి, యువజన, విద్యార్థి, మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.

## దూరవిద్యలో ఓపెన్ ఎస్ఎస్సి, ఇంటర్‌కు అవకాశం

### ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఏం. రూప్ సింగ్




పరిగి/దోమ, జూలై 26 (ప్రజాజ్యోతి) : తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ సొసైటీ సార్వత్రిక దూర విద్యా విధానంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించేందుకు ఆసక్తి గలవారు ఈ నెల 29వ తేదీ వరకు దిర్సంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశాలు పొందవచ్చునని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎం.రూప్ సింగ్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఏం డి సర్దార్ మియా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ కారణాలతో చదువును మధ్యలో ఆపేసిన వారికి ఇది మంచి అవకాశం అని తెలిపారు. పదవ తరగతిలో చేరేందుకు 14 సంవత్సరాల వయసు నిండిన వారై ఉండి జనన ధ్రువీకరణ పత్రము లేదా టీ సి, ద్వారా అడ్మిషన్లు పొందవచ్చునని అదేవిధంగా ఇంటర్మీడియట్లో అడ్మిషన్ పొందేందుకు పదో తరగతి ఉత్తీర్ణులైన వారితోపాటు ఇంటర్లో ఫెయిల్ అయిన వారు కూడా అర్హులని, ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలిపారు. సెలవు రోజులలో మాత్రమే తరగతుల నిర్వహణ ఉంటుందని, విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇంటర్లో ఫెయిల్ అయినప్పటికీ మీరు పాసైన రెండు సబ్జెక్టులను మినహాయించి మిగిలిన మూడు సబ్జెక్టులకు పరీక్షలు రాసే అవకాశం వుందని అన్నారు. మహిళలు, వ్యాపారస్తులు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది గొప్ప అవకాశం అని, అతి తక్కువ ఫీజు ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ మీడియం లో సీఇసీ ,హెచ్ ఇ సి గ్రూపులలో అడ్మిషన్ పొందవచ్చునని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. అడ్మిషన్లు పొందాలనుకునేవారు.

8501862351, 8500554174 నంబర్లను సంప్ర దించవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రూప్ సింగ్ తెలియ జేశారు.

## మంచిర్యాలలో లక్ష్మి టాకీస్

- రాజీవ్ నగర్ ఫ్లైఓవర్ వెంటనే నిర్మించాలి
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల, 26, జులై (ప్రజాజ్యోతి) : మంచిర్యాల లోని లక్ష్మి టాకీస్--రాజీవ్ నగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ సెంట్రల్ జోన్ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, వాటి అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మంచిర్యాల ఎమ్మెల్యే గెలిచిన నెల రోజుల్లోనే లక్ష్మి టాకీస్--రాజీవ్ నగర్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని ఆరోపించారు. ఫ్లైఓవర్ నిర్మాణం ఆలస్యం కావడంతో టు టౌన్ ప్రాంత ప్రజలు నిత్యం తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో గాజుల ముఖేష్ గౌడ్, రంగ శ్రీశైలం, గోపతి రాజయ్య, బోట్ల అనిత, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, వైద్య శ్రీధర్, బోయిని హరికృష్ణ, బెల్లంకొండ మురళి, తరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



### సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్

# డ్రంక్ డ్రైవ్ 327 మందిపై కేసులు

సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసిపి అడ్మిన్ జి నరేందర్






శేరిలింగంపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి) : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసిపి అడ్మిన్,జి నరేందర్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 327 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 255 ద్విచక్ర వాహనదారులు,13 ఆటోలు,55 కార్లు, 04 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---270 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -35 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -22 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.

వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠ శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (20.07.2026 -- 25.07.2026) లో 182 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. 04 మందికి జరిమానా, జైలు శిక్ష, 02 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,176 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి






- సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్
- కొత్తూర్ నాట్కో కంపెనీ ముందు 7 హిల్స్ బిర్యాని పాయింట్ ను ప్రారంభించిన సర్పంచ్ గబ్రు చౌహాన్
- సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్

కొత్తూర్ జులై 26 (ప్రజా జ్యోతి) : జీవితమంటేనే ఎన్నో ఆటుపోట్లు. అన్నిటినీ తట్టుకొని ముందుకు వెళితేనే జీవనం సాగించగాలుగుతామని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు.ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నాట్కో కంపెనీ (సిడి తండా చౌరస్తాలో) ప్రోపరేటర్ రమేష్ నాయక్ ఏర్పాటు చేసిన 7 హిల్స్ బిర్యానీ ను సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్,సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కస్టమర్లకు మంచి ఆహారాన్ని అందిస్తే వ్యాపారంలో రాణించవచ్చని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సదానందం గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తులసి రామ్ నాయక్, ఉపసర్పంచ్ రవీందర్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ రూప్ సింగ్ నాయక్, నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,నాయకులు ఆకుల జ్ఞానేశ్వర్, చందర్, కిషన్ నాయక్, లింబ్య, సేవియా, వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్, శాంతి శ్రీను నాయక్, నాగేష్ నాయక్, పత్తి శ్రీను నాయక్, బిజెపి నాయకుడు హేమంత్ నాయక్, బాబు నాయక్, రవీందర్ నాయక్, రాజు నాయక్, రవీందర్ నాయక్, రంజిత్ నాయక్, నరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఫర్నిచర్ వ్యర్థాల బాధ్యతాయుత నిర్వహణకు సీఎంసీ కృషి






- సర్క్యులర్ ఎకానమీ దిశగా నిరంతర చర్యలు

శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి) : సైబరాబాద్ సుస్థిర ఘన వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహించే క్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఫర్నిచర్ వ్యర్థాల బాధ్యతాయుత నిర్వహణ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. ఉపయోగంలో లేని ఫర్నిచర్‌ను శాస్త్రీయంగా నిర్వహించడం,పునర్వినియోగం మరమ్మతులు,రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా ల్యాండ్‌ఫిల్‌లకు చేరే వ్యర్థాలను తగ్గించడం, సహజ వనరులను పరిరక్షించడం మరియు సర్క్యులర్ ఎకానమీ భావనను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం ద్వారా పౌరులు,నివాస సముదాయాలు,వాణిజ్య సంస్థలు,ఇతర సంస్థలు ఉపయోగించగలిగే ఫర్నిచర్‌ను పారవేయకుండా పునర్వినియోగం,మరమ్మతులు,రీసైక్లింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎంసీ ప్రోత్సహిస్తోంది. దీనివల్ల వ్యర్థాల ఉత్పత్తి తగ్గడంతో పాటు వనరుల సమర్థ వినియోగానికి అవకాశం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐకియా ఇండియా అమలు చేస్తున్న బయో బ్యాక్ ఛ రిషిప్ ప్రోగ్రామి ద్వారా బాధ్యతాయుత ఫర్నిచర్ నిర్వహణకు అందిస్తున్న సహకారాన్ని సీఎంసీ అభినందిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా అర్హత కలిగిన ఉపయోగించిన ఫర్నిచర్‌ను వినియోగదారుల నుంచి స్వీకరించి, తనిఖీ చేసిన అనంతరం తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చి, ఫర్నిచర్‌కు రెండో జీవితం కల్పిస్తున్నారు.

పర్యావరణ హితమైన వ్యర్థాల నిర్వహణను మరింత బలోపేతం చేయడానికి ప్రజలు, సంస్థలు మరియు వాణిజ్య సంస్థలు బాధ్యతాయుత ఫర్నిచర్ వ్యర్థాల నిర్వహణలో భాగస్వాములు కావాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కోరుతోంది.

# జూలై 26,28,29 తేదీలలో మల్కారం రైతు వేదికలో విత్తన మేళా



- ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి
- శంషాబాద్ మండల వ్యవసాయాధికారి శ్వేత

రాజేంద్రనగర్, జూలై 26 (ప్రజా జ్యోతి) : జూలై 27,28,29న జరిగే విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలని శంషాబాద్ మండల వ్యవసాయాధికారి శ్వేత పేర్కొన్నారు. ఎల్- నినో ప్రభావంతో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు జులై 27,28,29 తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మల్కారం రైతు వేదికలో విత్తన మేళాను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన మరియు అవసరమైన నాణ్యమైన ఆరుతడి పంటల విత్తనాలతో పాటు వివిధ రకాల కూరగాయల విత్తనాలను అందుబాటులో ఉంటాయని చెప్పారు .వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సంబంధిత విత్తన అధీకృత డీలర్లు వివిధ రకాల విత్తనాలను విక్రయించాలని సూచించారు. ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో వరికి బదులుగా తక్కువ నీటి వినియోగం ఉండే పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ ఇప్పటికే అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి కంటింజెన్సీ ప్రణాళికను అమలు చేస్తోందని తెలిపారు.ప్రభుత్వ సూచన మేరకు ప్రత్యామ్నాయ పంటలైన కందులు, మినుములు, పెసర, నువ్వులు, మొక్కజొన్న, జొన్న, సజ్జ, రాగి, పత్తి, మిరప కూరగాయలు సాగు చేపట్టి మంచి దిగుబడులు సాధించాలని కోరారు. ఈ మేళాలో విత్తనాలతో పాటు నానో యూరియా మరియు నానో డిఏపి కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్వేత సూచించారు.

## కుమ్మర సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

- శ్రీశైలం, నాగరాజు ఆధ్వర్యంలో సంఘం ఎన్నిక
- ఎన్నికైన కార్యవర్గానికి ఘనంగా సన్మానం



యాచారం, జులై 26 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని నందివనపర్తిలో కొండాపురం శ్రీశైలం, కొండాపురం నాగ రాజు ఆధ్వర్యంలో నూతన కుమ్మర సంఘం (శాలివాహన) కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జాపాల రవి, అధ్యక్షులుగా కొండాపురం భాస్కర్, ఉపాధ్యక్షులుగా కొండా పురం వెంకటేష్, కొండాపురం రాజు, ప్రధాన కార్యదర్శిగా జాపాల శ్రీనాథ్, కార్యదర్శిగా కొయ్యడ నవీన్, ఆర్థిక కార్యదర్శిగా కొండాపురం శివకుమార్, సాంస్కృతిక కార్యద ర్శిగా కొండాపురం రమేష్ కొండాపురం, మల్లేష్, ప్రచార కార్యదర్శిగా కొండాపురం శ్రీకాంత్, కొండాపురం రమేష్ తోపాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. శ్రీశైలం నాగరాజు మాట్లాడుతూ.. కుమ్మరులంతా ఐక్యంగా ఉంటూనే హక్కులు సాధించుకోవాలని చెప్పారు. ఎన్నికైన వారంతా కుమ్మరుల సమస్యలను గుర్తించి సమస్యలను పరిష్కరించడంతోపాటు కుమ్మరులు మరింత ఆర్థికంగా బలోపేతం అయ్యేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కొండాపురం ఈశ్వర్, శ్రీనివాస్, రాజు కుమార్, కృష్ణ, శేఖర్, బాలరాజు, మల్లయ్య, జాపలా నర్సింహా, రమేష్, పాల్గొన్నారు.

## కస్టమర్లకు మంచి భోజనం అందించాలి

- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్
- కొత్తూర్ నాట్కో కంపెనీ ముందు 7 హిల్స్ బిర్యాని (ఫాస్ట్ ఫుడ్) పాయింట్ ప్రారంభం
- ప్రోపరేటర్ రమేష్ నాయక్ శుభాకాంక్షలు తెలిపిన సుదర్శన్ గౌడ్



కొత్తూర్ జులై 26 (ప్రజా జ్యోతి) : కస్టమర్లకు మంచి భోజనం అందించాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నాట్కో కంపెనీ వద్ద ప్రోపరేటర్ రమేష్ నాయక్ ఏర్పాటు చేసిన 7 హిల్స్ బిర్యానీ ను ప్రారంభోత్సవంలో సర్పంచ్ గబ్రు చౌహాన్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుద ర్శన్ గౌడ్ హాజరై ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్టమర్లకు మంచి ఆహారాన్ని అందిస్తే వ్యాపారంలో రాణించవచ్చని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రామ్ నాయక్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిలకమర్రి నరసింహ, చింత సాయి తేజేశ్వర్, నరసింహ గౌడ్,విక్రమ్,తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ హాకీ క్రీడకు తెలంగాణ జట్టు

### హాకీ జట్టు అధ్యక్షులు కొండ విజయకుమార్



శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి) : తమిళనాడు కోయంబత్తూరు లో ఈ నెల 28 నుండి ఆగస్టు 8 వరకు నిర్వహిస్తున్న జాతీయ జూనియర్ బాలురు హాకీ కప్ కు తెలంగాణ హాకీ జట్టు సిద్ధం అయినట్లు తెలంగాణ హాకీ జట్టు ఆధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ తెలిపారు. వారం రోజులుగా గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ప్రత్యేక క్యాంప్ లో తెలంగాణ రాష్ట్రం వివాదం జిల్లాల హాకీ క్రీడాకారులు సుమారు 24 మంది పాల్గొన్నారు.ప్రతిభ చూపిన హాకీ క్రీడా కారులతో 18 మంది క్రీడాకారులు తో టీం సిద్దం చేసినట్లు టోర్నీలో పాల్గొనేందుకు బయలు దేరుతున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. జాతీయ టోర్నీలో తెలంగాణ జట్టు రాణించేలా ప్రత్యేక శిక్షణ క్యాంప్ లో ఇచ్చినట్లు సెక్రటరీ, మాజీ అంతర్జాతీయ క్రీడాకారుడు భీంసింగ్ పేర్కొన్నారు. కెప్టెన్‌గా మహమ్మద్ ఓమర్ ఖాన్, రాహుల్ చౌదరి, బాలాజీకుమార్, సింగం మధు,దండ లింగయ్య, సంగ శ్రీరాం,సర్దార్ ప్రభోత్ సింగ్, బి.కౌషిక్, తోయేటి లోకేశ్, గౌరిగాల ఆశోక్, బానోత్ మహేందర్, నిఖిల్ చాంద్, పియూశ్, అతారం జగ్ జీవన్, కుంచం రాకేశ్, హరి ఓం సాయి, బుక్యాభరత్, రావుల గణేశ్ సభ్యులుగా కోచ్ సురేందర్ సింగ్, మేనేజర్‌గా ముప్పిడి నాగరాజులు నియామకం అయినట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు.

## నవోదయ ఉచిత మెగా టాలెంట్ టెస్ట్‌కు అపూర్వ స్పందన,

ఎండపల్లి, జూలై 26 ప్రజా జ్యోతి
నవోదయ విద్యాసంస్థలలో ప్రవేశాల కోసం మండలంలోని రాజారాం పల్లి లో ప్రగతి కోచింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నవోదయ మెగా టాలెంట్ టెస్ట్ కు విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి విశేష



స్పందన లభించిందనీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు,మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎక్కువ మొత్తంలో విద్యార్థులు పరీక్షలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఆసక్తి కనబరచగా,పరీక్షా కేంద్రం వద్ద ఉదయం నుంచే విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష నిర్వహణకు నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేయగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ
టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడంతో పాటు, నవోదయ ప్రవేశ పరీక్షకు అవసరమైన అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కాగా పరీక్షకు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు రావడం, భారీగా విద్యార్థులు పరీక్షకు హాజరుకావడం పట్ల ప్రగతి కోచింగ్ అకాడమీ నిర్వాహకులు సుమన్, శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

## అభివృద్ధే అజెండా.. కాంగ్రెస్‌లో భారీ చేరికలు

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నేతృత్వంలో కాంగ్రెస్ బలోపేతం

కొడిమ్యాల,జూలై 26,(ప్రజాజ్యోతి):
మండలంలోని తిప్పాయిపల్లి, నల్లగొండ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సంగ అరవింద్, బొడ్డు సోలమన్, పలువురు వార్డు సభ్యులతో పాటు సుమారు 100 మంది యువకులు ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో
కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై



పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగ రావు,ఏయంసి వైస్ చైర్మన్ కొండూరి రాజేష్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్,సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కడారి మల్లేశం,మాజీ డీసీసీబీ డైరెక్టర్ గుడి మల్లిఖార్జున్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మల్లన్నపేట్ గ్రామానికి చెందిన బుర్ర శ్రీధర్ గౌడ్ అనే వ్యక్తి గత రెండు రోజులనుండి కనిపించడం లేదు



(గొల్లపెల్లి జులై 26 ప్రజాజ్యోతి)
గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన బుర్ర శ్రీధర్ గౌడ్ (28) అనే వ్యక్తి శనివారం ఉదయం 7:00 గంటల నుండి కనిపించకుండా పోయాడు ఇతని ఎత్తు సుమారు 5.5 అడుగులు ఛామన ఛాయ కలిగి ఉంటాడు మిస్సింగ్ సమయంలో బ్లాక్ టీ-షర్ట్ మరియు ప్యాంట్ ధరించి ఉన్నాడని ఇతని తల్లి బుర్ర భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది ఎం కృష్ణ సాగర్ రెడ్డి ఎస్ ఐ గొల్లపల్లి.

## బాధితుడికి భరోసా.. చేయూతకు హామీ

కొడిమ్యాల, జూలై 26 (ప్రజాజ్యోతి):
మండలం కోనాపూర్ గ్రామంలో ఇటీవల కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి చెందగా, మరో 25 గొర్రెలు తీవ్రంగా గాయపడిన విషయం విదితమే. ఈ ఘటనలో తీవ్రంగా నష్టపోయిన బాధితుడు మిరుపాల పర్వతాలను స్థానిక



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, ప్రభుత్వం తరపున తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన అరుణ్

మెట్‌పల్లి, జూలై 26, ప్రజా జ్యోతి: మానవత్వానికి నిదర్శనంగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన యువ ఫోటోగ్రాఫర్ అరుణ్ అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడేందుకు ముందుకొచ్చారు. జగ్గసాగర్ గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి మెట్‌పల్లిలోని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమైంది. రక్తదాత కోసం ఆందోళన చెందుతున్న కుటుంబ సభ్యులు రక్తదాతల అనుసంధానకర్తలు ఉదయ్ కుమార్, పుల్ల వెంకటేష్‌ను సంప్రదించారు. వెంటనే వారు మెట్‌పల్లికి చెందిన మేఘన స్టూడియో & కిడ్స్ స్టూడియో యజమాని, ఆక్టివ్ బ్లడ్ డోనర్, మెట్‌పల్లి కెమెరా క్లబ్ సభ్యుడు అరుణ్‌కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అరుణ్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని బి పాజిటివ్ రక్తాన్ని దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయంలో స్పందించి ప్రాణదాతగా నిలిచిన అరుణ్‌ను శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుడు డా. రవి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, మెట్‌పల్లి కెమెరా క్లబ్ సభ్యులు, రక్తదాతల అనుసంధానకర్తలు ఉదయ్ కుమార్, పుల్ల వెంకటేష్, యువజన సంఘాల ప్రతినిధులు, రోగి కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. "రక్తదానం మహాదానం.. మీ ఒక్క రక్తదానం మరొకరి జీవితాన్ని



కాపాడగలదు" అంటూ స్వచ్ఛంద రక్తదాతలు మరింత మంది ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

## కార్గిల్ విజయం - భారత వీరజవాన్ల త్యాగానికి చిరస్మరణీయ గాథ

### మంచు పర్వతాలపై మరణాన్ని జయించి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన భారత సైన్యం

వీణవంక, జూలై 26 ( ప్రజాజ్యోతి )
భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిన రోజు. దేశ సార్వభౌమ త్వాన్ని కాపాడేందుకు భారత సైనికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా పోరాడి సాధించిన అపూర్వ విజయానికి గుర్తుగా ఈ రోజును "కార్గిల్ విజయ్ దివస్"గా దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. కార్గిల్ యుద్ధం కేవలం సరిహద్దుల కోసం జరిగిన పోరాటం కాదు.. భారత ఎదుర్కోవడం అత్యంత క్లిష్టమైన సవాలు. అయినప్పటికీ భారత సైన్యం అసాధారణ ధైర్యంతో ముందుకు సాగి ప్రతి శిఖరాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది.
టైగర్ హిల్‌పై మళ్లీ ఎగిరిన త్రివర్ణ పతాకం
యుద్ధంలో అత్యంత కీలక ఘట్టంగా నిలిచింది టైగర్ హిల్ తిరిగి స్వాధీనం. అలాగే టోలోలింగ్ సహా అనేక వ్యూహాత్మక శిఖరాలను భారత సైన్యం చిరస్థాయిగా నిలిచారు.
కార్గిల్ నేర్పిన పాఠాలు
కార్గిల్ యుద్ధం భారత భద్రతా వ్యవస్థలో కీలక మార్పులకు నాంది పలికింది. సరిహద్దు నిఘా, ఆధునిక ఆయుధాలు, సమాచార వ్యవస్థలు, సైనిక శిక్షణ మరింత బలోపేతమ య్యాయి. దేశ భద్రత విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ యుద్ధం స్పష్టంగా తెలియజేసింది.





సైనికుల ధైర్యం, త్యాగం, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన చారిత్రక ఘట్టం. చొరబాటుతో మొదలైన యుద్ధం 1999 మే నెలలో పాకిస్తాన్ సైనికులు, ఉగ్రవాదుల ముసుగులో జమ్మూ-కాశ్మీర్‌లోని కార్గిల్, ద్రాస్, బటాలిక్ ప్రాంతాల్లోని ఎత్తైన పర్వత శిఖరాలను రహస్యంగా ఆక్రమించారు. ఈ చొరబాటును గుర్తించిన భారత సైన్యం వెంటనే "ఆపరేషన్ విజయ్"ను ప్రారంభించింది. శత్రువులను భారత భూభాగం నుంచి తరిమికొట్టడమే లక్ష్యంగా భారీ సైనిక చర్యలు చేపట్టింది.
ప్రకృతితోనూ... శత్రువుతోనూ పోరాటం ర్గిల్ యుద్ధం సాధారణ యుద్ధం కాదు. సముద్ర మట్టానికి 16 వేల నుంచి 18 వేల అడుగుల ఎత్తులో, మైనస్ ఉష్ణోగ్రతల్లో, ఆక్సిజన్ కొరత మధ్య భారత జవాన్లు పోరాడారు. ఒకవైపు నిలువుగా ఉన్న మంచు పర్వతాలను అధిరోహించాల్సి రావడం, మరోవైపు ఎత్తైన ప్రాంతాల్లో దాగి ఉన్న శత్రువుల కాల్పులను తిరిగి కైవసం చేసుకుంది. ఈ విజయాలు యుద్ధ దిశనే మార్చేశాయి. చివరకు 1999 జూలై 26న భారత ప్రభుత్వం విజయాన్ని ప్రకటించగా, పాకిస్తాన్ దళాలు వెనక్కి తగ్గాయి.
అమరుల త్యాగం
ఈ యుద్ధంలో భారత సైన్యానికి చెందిన 527 మంది వీర జవాన్లు అమరులయ్యారు. వెయ్యికి పైగా సైనికులు గాయపడ్డారు. దేశ సరిహద్దులు సురక్షితంగా ఉండేందుకు వారు చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.
చరిత్రలో నిలిచిన వీరులు
కార్గిల్ యుద్ధం ఎందరో అమర వీరులను దేశానికి పరిచయం చేసింది. కెప్టెన్ విక్రమ్ బాత్రా "యే దిల్ మాంగే మోర్" అంటూ శత్రువుపై విరుచుకు పడి వీరమరణం పొందారు. ఆయనతో పాటు లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండే, గ్రెనేడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్, రైఫిల్‌మన్ సంజయ్ కుమార్ వంటి వీరులు అసాధారణ పరాక్రమంతో దేశ ప్రజల గుండెల్లో ప్రతి భారతీయుడు గుర్తుంచుకోవాల్సిన రోజు
ప్రతి ఏడాది జూలై 26న దేశవ్యాప్తంగా అమర జవాన్లకు నివాళులు అర్పిస్తూ కార్గిల్ విజయ్ దివస్ నిర్వహిస్తారు. పాఠశాలలు, కళాశాలలు, సైనిక కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వీరుల త్యాగాలను స్మరించుకుంటారు. కొత్త తరానికి దేశభక్తి, సేవా భావాన్ని చాటిచెప్పే సందర్భంగా ఈ రోజు నిలుస్తుంది.
కార్గిల్ యుద్ధం మనకు ఒక విషయాన్ని గుర్తు చేస్తుంది... దేశ సరిహద్దుల్లో నిలబడి ప్రాణాలను పణంగా పెట్టే సైనికుల వల్లే మనం ప్రశాంతంగా జీవిస్తున్నాం. వారి త్యాగం, వారి ధైర్యం, వారి దేశభక్తి భారత చరిత్రలో శాశ్వతంగా నిలిచిపో తాయి.
"వారు తమ నేటిని త్యాగం చేశారు... మన రేపటి కోసం."
కార్గిల్ అమర వీరులకు దేశం యావత్తు శిరస్సు వంచి నివాళులర్పి స్తోంది.

## వేములవాడ రాజన్న క్షేత్రానికి రూ.99.40 కోట్లు మంజూరు.. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హర్షం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి అభినందనీయం..

వేములవాడ,జులై,26:ప్రజాజ్యోతి.
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సమగ్ర అభివృద్ధి, విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం మరో రూ.99.40 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులు శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తాజా నిధుల మంజూరుతో ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం నిధులు రూ.249.40 కోట్లకు చేరుకున్నాయి. రాజన్న ఆలయాభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేయడంపై వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో వైస్ చైర్మన్, పాలకవర్గ కౌన్సిలర్లతో కలిసి స్థానిక శాసనస భ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించి వారు అభివృద్ధిపై చర్చించారు. అనంతరం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, మన వేములవాడ పుణ్యక్షేత్రానికి మహర్దశ పట్టిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర కృషి, పట్టుదలతోనే రాజన్న ఆలయానికి రూ.249.40 కోట్ల భారీ నిధులు మంజూర య్యాయని కొనియాడారు. వేములవాడ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు, నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సహా ఇతర మంత్రులకు మున్సిపాలిటీ తరపున, ప్రజల తరపున మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
దేశంలోనే అత్యంత ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటిగా వెలుగొం దుతున్న రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం దశలవారీగా నిధులు విడుదల చేస్తోందని చైర్మన్ పుల్కం రాజు పేర్కొన్నారు. గత 2023-24 బడ్జెట్‌లో రూ.50 కోట్లు, 2024-25 బడ్జెట్‌లో రూ.100 కోట్లు విడుదల చేయగా, ఇప్పుడు మరో రూ.99.40 కోట్లు మంజూరు చేయడం ద్వారా ఆలయ విస్తరణ, మౌలిక వసతుల కల్పన పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే 45 శాతం పనులు పూర్తయ్యాయని, త్వరలోనే భక్తులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి వేములవాడ పట్టణం ఆధ్యాత్మికంగానే కాకుండా పర్యాటకంగానూ ఎంతగానో అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మన్



పుల్కం రాజు ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆలయాభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. శృంగేరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారి సలహాలు, సూచనలతో పనులు ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు

## నీట్ లో ఉత్తమ ర్యాంక్ సాధించిన కోరుట్ల విద్యార్థిని దేగామ శ్రీనుత

(కోరుట్ల, ప్రజా జ్యోతి, జూలై 26)
కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ ప్రధాన అర్చకులు దేగామ ప్రదీప్ శర్మ –లక్ష్మీ శరణ్య దంపతుల కుమార్తె దేగామ శ్రీనుత ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 577 మార్కులు సాధించి ఆల్ ఇండియా 19537 ర్యాంకు సాధించింది. అలాగే ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో 2251 ర్యాంకు సాధించింది. శ్రీనుత పదవ



తరగతి వరకు స్థానిక అక్షర హైస్కూల్ కోరుట్ల లో చదివి ఇంటర్మీడియట్ హైదరాబాద్ లోని నారాయణ కాలేజీలో చదివి నీట్ లో ర్యాంక్ సాధించడంతో కోరుట్ల పట్టణానికి చెందిన పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్ గారు, శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ శ్రీనుతను శాలువాతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కోశాధికారి అందె రాజ్ కుమార్, అర్చకులు ప్రదీప్ శర్మ, శ్రీధర్ శర్మ, ఆలయ కమిటీ డైరెక్టర్ ఆడెపు నరేష్ కుమార్, పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు బండి సురేష్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నపేటలో 30 లక్షల గోదాముకు పూజ.....

ఎల్లారెడ్డిపేట జూలై 26 (ప్రజాజ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలో ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామానికి 30 లక్షల రూపాయల



గోదాము నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరిసిల్ల నియోజక వర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ కల్లూరు బాపురెడ్డి సర్పంచ్ల ఫోరం కన్వీనర్ దొమ్మాటి నరసయ్య ఎస్కే గౌస్ గ్రామస్తులు పాలకవర్గ సభ్యులు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా 'జ్ఞాన సరస్వతి' భజన కార్యక్రమాలు

చొప్పదండి, జూలై 26 (ప్రజాజ్యోతి):
శనివారం తొలి ఏకాదశిని పురస్కరించుకొని చొప్పదండి శ్రీ



జ్ఞాన సరస్వతి భజన బృందం గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించారు. స్వయంభుగా వెలసిన స్వామి ఆలయానికి రావలసిందిగా ఆలయ అధ్యక్షులు శ్రీనివాసరావు ప్రత్యేకంగా ఈ బృందాన్ని ఆహ్వానించారు.కాగా వీరు ఆలపించిన భజన పాటలు విని భక్తులు పరవశం చెందారు. వేములవాడ రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో కూడా మొదటిసారిగా భజన కార్యక్రమం కు ఆహ్వానించారు. స్వామి సన్నిధిలో భజన పాటలు పాడి భక్తుల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి భజన బృందాన్ని శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమాల్లో భజన బృందం ప్రధాన సభ్యురాలు దండే రమాదేవి రవీందర్, పెంచికల రమాదేవి, గుర్రం జయప్రద, గాజుల రమాదేవి, మంద విజయ, భీమనాతిని విజయ సుంకే రాజమణి, కట్ల మల్లేశ్వరి, బుర్ర లావణ్య , చెట్టిపెల్లి సరళ, సిరిపురం లావణ్య, నడిమెట్ల భూలక్ష్మి , అడిగొప్పల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో బీఆర్ఎస్ నేత కుటుంబ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

వీణవంక, జులై 26(ప్రజాజ్యోతి )
వీణవంక మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాధాకృష్ణ (ఆర్కే) కుమార్తె నూతన వస్త్రాలంక రణ కార్యక్రమం ఆదివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు హాజరై వధువును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన అతిథులు, కుటుంబంలో ఆనందం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



## స్నిగ్ధారెడ్డి బాలసాహిత్య పురస్కారాన్ని అందుకున్న పోతురాజు



**సత్తుపల్లి జూలై26 (ప్రజాజ్యోతి)** తెలుగు సాహితీ వనం తొమ్మిదవ వార్షిక మహోత్సవం సందర్భంగా, హైదరాబాదు రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో స్నిగ్ధారెడ్డి బాల సాహిత్య పురస్కారాన్ని సత్తుపల్లి బాల సాహిత్య రచయిత ఆవుల పోతురాజు స్వీకరించారు.తెలుగు సాహితీ వనం నిర్వాహకులు శాంతికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,డాక్టర్ అంపశయ్య నవీన్, డాక్టర్ పెద్దింటి అశోక్ కుమార్ తదితరుల సమక్షంలో ఈ పురస్కారాన్ని నిర్వాహకులు అందచేశారు. పేద కుటుంబంలో జన్మించి చదువుతోపాటు బాల సాహిత్యంలో పోతురాజు చేస్తున్న కృషికి అతిధులు ప్రశంసలు అందచేశారు. పన్నెండు వేల రూపాయల సహాయం నిరుపేద వర్గానికి చెందిన పోతురాజు చదువు నిమిత్తం వేదిక నుండి పన్నెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అతిధులు అందచేశారు. పోతురాజు ప్రతిభను గుర్తించి సాహిత్య రచనకు ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి వెంకటాచార్యులును ఈ సందర్భంగా అభినందించారు. అభినందనల వెల్లువ రవీంద్రభారతిలో ఆవుల పోతురాజు స్నిగ్ధారెడ్డి సాహిత్య పురస్కారాన్ని స్వీకరించిన సందర్భంగా సత్తుపల్లి లోని పలు సంస్థలు ప్రముఖులు ప్రశంసలు అందచేసారు.సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ రాగమయి,ఆషా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు,సృజన నిర్వాహకులు వాసు, ఆడమ్స్, నాగేశ్వరరావు, అయ్యదేవర శేషగిరి, మాదిరాజు మాలతి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు కేశవరెడ్డి, ప్రకాశరావు, రామిశెట్టి సుబ్బారావు, డి.కృష్ణయ్య, నర్సయ్య, బూరుగు దాసు తదితరులు ప్రశంసలు అందచేసిన వారిలో ఉన్నారు.

## అమరులైన కార్గిల్ వీర జవాన్‌లకు ఘన నివ్వాళ్ళు

**- సయ్యద్ మోహినుద్దీన్ బీజేపీ మైనారిటీ నాయకులు**



**నేలకొండపల్లి, జూలై 26 ప్రజా జ్యోతి :** కార్గిల్ యుద్ధంలో అమరులైన జవాన్లకు నివాళులర్పిస్తున్నట్లు బీజేపీ మైనారిటీ జిల్లా నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ పేర్కొన్నారు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన... మాట్లాడుతూ.. భారత సైన్యం యొక్క ధైర్యసాహసాలు, త్యాగానికి ఇది ప్రతీక కార్గిల్ దివస్ 1999లో లడఖ్‌లోని కార్గిల్, ద్రాస్ సెక్టార్లలో భారత భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించిన పాకిస్తాన్ సైనికులను మరియు తీవ్రవాదులను వెనక్కి తరిమికొట్టడానికి భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్' ప్రారంభించింది అని,మే 1999లో ప్రారంభమైన ఈ యుద్ధం దాదాపు 60 రోజుల పాటు కొనసాగింది. జూలై 26, 1999న భారత సైన్యం పాకిస్తాన్ బలగాలను పూర్తిగా తరిమేసి, కార్గిల్ శిఖరాలపై మన త్రివర్ణ పతాకాన్ని తిరిగి ఎగురవేసింది అన్నారు ఈ యుద్ధంలో దాదాపు 527 మందికి పైగా భారత సైనికులు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించారని,దేశం కోసం పోరాడి అమరులైన ఆ వీర జవాన్ల త్యాగాలను స్మరించుకోవడానికి ప్రతీ సంవత్సరం జులై 26 న నివాళులు అర్పిస్తారని కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ వద్ద, అలాగే ద్రాస్‌లోని 'కార్గిల్ వార్ మెమోరియల్' వద్ద ప్రధానమంత్రి, రక్షణ మంత్రి మరియు సైనిక దళాల అధిపతులు అమరవీరులకు అంజలి ఘటిస్తారని,భారతమాత రక్షణ కోసం పోరాడిన మన సైనికుల దేశభక్తిని, శౌర్యాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తుచేసే పవిత్రమైన రోజు ఇదిఅన్నారు.

## మతిస్థిమితం లేక
## ట్రాన్స్ ఫార్మర్ పట్టుకున్న యువకుడు

**- స్థానికుల చొరవతో తీవ్ర గాయాలతో బయటపడ్డ వైనం**




**నేలకొండపల్లి, జులై 26 ప్రజా జ్యోతి:** మతిస్థిమితం లేని ఓ యువకుడు హల్చల్ చేశాడు...జనం చూస్తుండుగానే... విద్యుత్ ట్రాన్సఫార్మర్ ను పట్టుకున్నాడు... స్థానికుల స్పందన తో తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన నాగేశ్వరరావు అనే యువకుడు ఇటీవల మతిస్థిమితం లేకపోవటంతో ప్రమాదకరమైన పనులు చేస్తున్నారు. ఆదివారం పట్టపగలు అందరూ చూస్తుండుగానే... పరుగులు పెడుతూ హల్ చల్ చేసి... నేరుగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను పట్టుకున్నాడు. విద్యుత్ షాక్ తో కేకలు వేయటంతో స్థానికులు ఘటన ను చూసి వెంటనే కర్రలు, చీపుర్లు ఇతరత్రా వస్తువులతో కొట్టి అతని ని ట్రాన్స్ఫార్మర్ నుంచి విడదీశారు. అప్పటికే చేతులు కాలాయి...తీవ్ర రక్తస్రావం కావటంతో స్థానికులు 108 కు సమాచారం అందించారు. ఘటనా స్థలంలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. కాగా మతిస్థిమితం లేక...అవసరమైన మందులు అందక...ఆదరించే వారు లేక... ప్రతీ నెలలో ఇలాంటి ప్రమాదకర పనులు చేస్తూ హల్ చల్ చేస్తున్నాడని.:. ఎవరైనా స్వచ్ఛంధ సంస్థలు స్పందించి అతనికి ఎవరైనా సహాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## జాతరను తలపించిన చెరువు..!

**- టన్నుల చేపలు...పరులు పాలు. చేపల వేటలో పాల్గొన్న వందల మంది**




**నేలకొండపల్లి, జులై 26 ప్రజాజ్యోతి:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి ఊర చెరువు లో చేపల లూటీ లో వందల మంది పాల్గొన్నారు. దాదాపు 20 టన్నుల కు పైగా చేపలు పరులు పాలైనట్లు సోసైటీ సభ్యులు వాపోతున్నారు. ఊర చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల మధ్య పంచాయతీ తో శనివారం చేపల లూటీ జరిగింది. విషయం తెలుసుకున్న పరిసర ప్రాంతాల కు చెందిన ప్రజలు ఆదివారం చెరువులో పడ్డారు. మండలం లోని ఆజయతండా, చెరువుమాధారం, బైరవునిపల్లి, నాచేపల్లి, కొత్తూరు, నేలకొండపల్లి, మంగాపురంతండా తదితర . ప్రాంతాల కు చెందిన వందల మంది చెరువులో చేపల వేట కు దిగారు.. దాదాపు 20 టన్నుల కు పైగా చేపలు దొరికినట్లు పలువురు తెలిపారు. జనంతో చెరువు కట్ట, చెరువు లో వేట తో జాతరను తలపించింది. ఒక్కో చేప దాదాపు 5 కిలోల నుంచి 7 కిలోల వరకు పైగా సైజు ఉన్నాయి. కిలో రూ.100 నుంచి 120 వరకు విక్రయించారు. చెరువు కు ప్రభుత్వం ఉచితంగా చేపలు అందించారు. చేపల లూటీ విషయంలో రెండు వర్గాలు కూడ మిన్నుకుండిపోయారు. చెరువు లో సభ్యులై ఉండి...సంఘంలో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు కూడ కొనుగోలు చేసుకోవటం కొసమెరుపు.

## ఆరు డంప్‌లు స్వాధీనం

**- ఐఈడీలు, పేలుడు పదార్థాలు సహా 30 రకాల సామగ్రి స్వాధీనం**

**చర్ల , జూలై 26:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బస్తర్ డివిజన్‌లోని బీజాపూర్ జిల్లాలో సీఆర్పీఎఫ్, కోబ్రా బలగాలు చేపట్టిన నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భారీ విజయాన్ని సాధించాయి. హిరామ్‌గుండ అటవీ ప్రాంతంలో నక్సలైట్లు దాచిపెట్టిన ఆరు డంప్‌లను గుర్తించి వాటిలో భారీ మొత్తంలో పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి.సీఆర్పీఎఫ్ బీజాపూర్ రేంజ్ డీఐజీ బీఎస్ నేగి మార్గదర్శకత్వంలో 199వ బెటాలియన్ కమాండెంట్ ఆనంద్ కుమార్, 85వ బెటాలియన్ కమాండెంట్ సునీల్ కుమార్ రాహి, 202వ కోబ్రా బెటాలియన్ కమాండెంట్ అలోక్ అవస్థి ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ నిర్వహించారు.199వ, 85వ సీఆర్పీఎఫ్ బెటాలియన్లు, 202వ కోబ్రా బెటాలియన్ సంయుక్త బృందాలు పిడియా, ముత్వండి ప్రాంతాల పరిధిలోని హిరామ్‌గుండ అటవీ ప్రాంతంలో విస్తృత గాలింపు చర్యలు చేపట్టి, నక్సలైట్లు దాచిపెట్టిన ఆరు డంప్‌లను స్వాధీనం చేసుకున్నాయి.స్వాధీనం చేసుకున్న సామగ్రిలో ఐఈడీలు, పేలుడు పదార్థాల తయారీకి ఉపయోగించే పరికరాలు, కార్డెక్స్ వైర్, డిటోనేటర్లు, గన్‌పౌడర్, రేడియో సెట్లు, విద్యుత్ పరికరాలు, నక్సలైట్ల దుస్తులు తదితర మొత్తం 30 రకాల వస్తువులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.గతంలో నక్సలైట్లకు ప్రధాన కేంద్రంగా ఉన్న హిరామ్‌గుండ-పిడియా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ 199వ బెటాలియన్ నిరంతర నక్సల్ వ్యతిరేక చర్యల ఫలితంగా నక్సలైట్ల ప్రభావం గణనీయంగా తగ్గిందని అధికారులు అన్నారు . ఈ ఆపరేషన్‌లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడించారు. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలు, ప్రజల రక్షణ, అభివృద్ధి కోసం నిఘా ఆధారిత ఆపరేషన్లను మరింత ఉధృతం చేసి, ప్రాంతాన్ని పూర్తిగా నక్సల్ రహితంగా మార్చేందుకు కట్టుబడి ఉన్నామని సీఆర్పీఎఫ్ అధికారులు తెలిపారు.




## గ్రామం నుంచి అంతరిక్షం వరకు
## మోర్తాలా నరేంద్రరెడ్డికి బీఆర్ఎస్ నాయకుల అభినందనలు



**ముదిగొండ జూలై 26(ప్రజా జ్యోతి )** విక్రమ్-1 రాకెట్ ప్రయోగంలో కీలక పాత్ర పోషించిన ముదిగొండ మండలం మాధాపురం గ్రామానికి చెందిన మోర్తాలా నరేంద్రరెడ్డి ని బిఆర్ఎస్ ముదిగొండ మండల నాయకులు అభినందించారు.గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగి దేశ అంతరిక్ష రంగంలో తన ప్రతిభను చాటిన నరేంద్రరెడ్డి సేవలు, కృషి, పట్టుదల యువతకు ఆదర్శంగా నిలుస్తాయని నాయకులు కొనియాడారు.

**గర్వకారణం - జిల్లాకే గర్వం**

అంతరిక్ష పరిశోధనల రంగంలో భారతదేశానికి మరింత గౌరవం తీసుకువచ్చే విధంగా విక్రమ్-1 ప్రయోగం విజయవంతం కావడం హర్షణీయమని వారు పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రయోగంలో నరేంద్రరెడ్డి భాగస్వామ్యం కావడం ముదిగొండ మండలానికే కాకుండా మొత్తం జిల్లాకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఆయన సాధించిన ఈ విజయం తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకమని, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

**శాలువాతో సత్కారం**

ఈ సందర్భంగా నాయకులు మోర్తాలా నరేంద్రరెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ నేపథ్యంతో వచ్చిన ఒక యువకుడు అంతరిక్ష సాంకేతిక రంగంలో తనదైన ముద్ర వేయడం గొప్ప విషయమని, ఆయన కృషి మరెందరికో మార్గదర్శకమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్,బంక మల్లయ్య, కోటి అనంతరాములు,గడ్డం వెంకటేశ్వర్లు,పడిశాల భద్రయ్య, మధుసూదన్ రావు, కేతిరెడ్డి రంగారెడ్డి, రెడ్డి మళ్ల సత్యనారాయణ రెడ్డి, కేతిరెడ్డి గోపిరెడ్డి, మోర్తాలా రవీందర్ రెడ్డి, పిల్లల మర్రి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఘన విజయం

**- రాష్ట్ర నాయకత్వానికి, పాల్గొన్న సభ్యులందరికీ బాణోతు లక్ష్మ కృతజ్ఞతలు**



**టేకులపల్లి, జూలై 26,ప్రజాజ్యోతి:** హైదరాబాద్ నాంపల్లిలోని ప్రకాశం హాల్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఘన విజయవంతమైందని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు లక్ష్మ తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి దివ్యాంగ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారని ఆయన పేర్కొన్నారు. దివ్యాంగ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, సంక్షేమ చర్యల అమలుపై చర్చలు జరిగాయని తెలిపారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఆట్లూరి లక్ష్మణ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు. సమ్మేళనం విజయవంతానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హబీబ్ మియా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, ముత్తినేని వీరయ్య వర్మ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోత్ జగ్గుదాస్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న సభ్యులందరికీ బాణోతు లక్ష్మ కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగ ఉద్యోగుల హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## భార్య, ఇద్దరు పిల్లలు అదృశ్యం

**- టేకులపల్లి మండలంలో కలకలం.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**





**టేకులపల్లి, జూలై 26,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం తొమ్మిదో మైల్ తండాలో భార్య, ఇద్దరు చిన్నారులు అదృశ్యమైన ఘటన స్థానికంగా తీవ్రచర్చనీయాంశంగా మారింది. పది రోజులుగా వారి ఆచూకీ లభించకపోవడంతో బాధిత కుటుంబం ఆందోళన వ్యక్తం చేస్తోంది.తండాకు చెందిన భూక్య మంగీలాల్ (36) భార్య భూక్య విజయ (30), పిల్లలు అనుశ్రీ (9), మోక్షిత్ (6) ఈ నెల 16న భర్త ఇంట్లో లేని సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఎంత వెతికినా ఆచూకీ దొరకకపోవడంతో మంగీలాల్ ఈ నెల 20న టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు వారి జాడ లభించలేదు. దీంతో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన మంగీలాల్, తన భార్యా పిల్లలను సురక్షితంగా గుర్తించి తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.ఈ ఘటనపై స్థానికంగా పలు రకాల ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో, వాస్తవాలను వెలికితీసేందుకు అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై టేకులపల్లి ఎస్ఐ తిరుపతిని వివరణ కోరగా, తొమ్మిదో మైల్ తండాకు చెందిన మహిళ, ఇద్దరు పిల్లలు కనిపించకుండా పోయిన ఘటనపై భర్త మంగీలాల్ ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు.

## ముత్యాలమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం



**చర్ల, జూలై 26:(ప్రజా జ్యోతి)** చర్ల మండలంలోని లింగా పురంపాడు గ్రామంలో గ్రామదేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి వార్షిక ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సంబరాల్లో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల తొలి రోజున గ్రామ మహిళలు భారీ సంఖ్యలో మంచినీటి బిందెలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.ఉత్సవాల ఏర్పాట్లను గ్రామ పెద్దలు, యువకులు పర్యవేక్షిస్తుండగా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, మొక్కుబడుల స్వీకరణ, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అల్లం దాసు, సాదం లోకనాథం, అడబాల సత్యనారాయణ, ముత్యాల రాణి, మేడిచర్ల సత్యనారాయణ, వేములపల్లి ప్రవీణ్, పున్నం వెంకటరమణ, పంజా రాజు, సాదం యుగంధర్ సాయి, కాకర్ల సత్యేంద్ర కుమార్, ముత్యాల చరణ్ తేజ, కాకర్ల సంతోష్ కుమార్, ముత్యాల సంపత్ కుమార్, కుక్కల చంటిబాబు, కర్ల లక్ష్మణరావు, పూజారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## కొప్పుల కుటుంబాన్ని
## పరామర్శించిన డాక్టర్ మట్టా



**సత్తుపల్లి జూలై26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పుల చెన్నకేశవరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినవారు. దశదినకర్మ ఆదివారం కావడంతో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మాజీ సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు, వేణు, కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

## కామేపల్లి సర్పంచ్‌ల
## సంఘం అధ్యక్షుడిగా ఇట్టశ్రీనివాస్



**కామేపల్లి ప్రజా జ్యోతి జులై 26** కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు ఇల్లందు శాసనసభ్యులు శ్రీకోరం కనకయ్య గారి ఆశీస్సులతో మరియు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ శ్రీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారి సూచనలతో సర్పంచ్లందరూ సమావేశమై కామేపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా ఇట్టా శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గరిడేపల్లి సర్పంచ్ ధారావత్ కంసేలిను ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండలంలోని సర్పంచ్లందరూ పాల్గొనడం జరిగింది.



## ముత్యాలంపాడులో
## భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ బోనాలు




**ములకలపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా బోనాలు సిద్ధం చేసిన మహిళలు వాటిని నెత్తిన పెట్టుకుని మేళతాళాల నడుమ నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పొడియం శ్రీను, మడకం నాగరాజు, మడకం రాముడు, పొడియం వెంకటేష్, చంటి, మడకం వెంకటేష్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు
## సకాలంలో హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం కలెక్టరేట్ , జులై 26, (ప్రజా జ్యోతి)** నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కావున సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# మంత్రి ఆదేశాలతో సంగంబండ రిజర్వాయర్ కు పంపింగ్ ప్రారంభం

## భీమా స్టేజ్ 1 నుండి 660 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన అధికారులు

మఖ్తల్ జులై 26 (ప్రజాజ్యోతి): ఎగువ కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణ





పూర్ డ్యాంలలో నీటి నిల్వ గరిష్ట స్థాయికి చేరుకోవడంతో శనివారం గేట్లు ఎత్తేశారు. గేట్ల ద్వారా,విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి కృష్ణా నదిలో స్వల్పంగా వరద ప్రవాహం తెలంగాణలోకి ఆదివారం చేరుకుంది. మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులతో కలసి మంత్రి సోదరుడు మాజీ సర్పంచ్ శేషగిరి భీమా స్టేజ్ 1 నుండి సంగం బండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు నీటి పంపింగ్ ను ప్రారంభించారు. ప్రస్తుతం కృష్ణా నదిలో 22600 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో ఈ సంవత్సరం వర్షాలు లేక వరి సాగు చేసేందుకు అయోమయ పరిస్థితిలో ఉన్న సందర్భంలో కర్ణాటక మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు కృష్ణానదిలో వరద నీరు వస్తుందనీ ఎదురుచూస్తున్న ఈ ప్రాంత రైతులకు ఆదివారం కృష్ణానదిలో స్వల్పంగా నీరు రావడం చల్లటి తీపి కబురు విన్నట్టు అయింది. నదిలో నీరు రావడంతో నది పరివాహ ప్రాంతాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా నదిలో స్వల్పంగా వరద నీరు రావడంతో చిన్న గోపులాపూర్ భీమా స్టేజ్ 1 నుండి భీమా స్టేజ్ 2కు అంటే సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు నీటి పంపింగ్ ప్రారంభమైంది. సంగంబండ రిజర్వాయర్ కింద వరి సాగు చేసే రైతులు ఇప్పటికే పొలాలను చదును చేసుకొని నారుమడులు పోసుకోవడం జరిగింది. అయితే సరైన వర్షాలు కురవక కృష్ణా నదిలో నీరు రాకపోవడంతో సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కి నీరు వస్తుందో లేదో అని వేసుకున్న నారుమడులు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్న క్రమంలో నారాయణపూర్ డ్యాంకు ఎగువన కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో శనివారం 35000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 10 గేట్ల ద్వారా 35000 క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు. ఎగువ నుంచి కృష్ణా నదిలో స్వల్పంగా వరద ప్రవాహం తెలంగాణలోకి ఆదివారం చేరుకుంది. దీంతో కృష్ణా నదిలో 35000 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నాడంతో డి.ఈ వెంకట రమణ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో చిన్న గోప్లాపూర్ భీమా స్టేజ్ 1 నుండి ఒక మోటార్ ఆన్ చేసి సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మెయిన్ కెనాల్ కాల్వకు 650 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అయితే చిన్న గోప్లాపూర్ భీమా స్టేజ్ 1 విడుదల చేసినటువంటి నీరు రాత్రిలోగా భీమా స్టేజ్ 2 చేరుకునే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో సంగం బండ బాలెన్సింగ్ రిజర్వాయర్ ఆయకట్టు వరి సాగు చేసే రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోళ్ల వెంకటేష్, వాకిటి హనుమంతు, చిట్యాల సర్పంచ్ రహీమత్ పాషా, నగేష్ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా.. ప్రజాస్వామ్య విజయానికి విద్యార్థి శక్తికి నిదర్శనం

### తెలంగాణ మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కే శైలజ

శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి): కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక కీలక పరిణామం. విద్యార్థులు, యువత,తల్లిదండ్రులు వ్యక్తం చేసిన ఆవేదనను చివరకు కేంద్ర ప్రభుత్వం గుర్తించాల్సిన పరిస్థితి ఏర్పడటం ప్రజాస్వామ్య శక్తికి నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం ఆయన రాజీనామాను ఆమోదించింది.దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో పారదర్శకత, పరీక్షల విశ్వసనీయత, విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లోనూ, ప్రజాక్షేత్రంలోనూ నిరంతరం సాగించిన పోరాటం ఈ అంశాన్ని జాతీయ చర్చగా మార్చింది.విద్యార్థుల సమస్యలను నిరంతరం ప్రజల ముందుకు తీసుకువచ్చిన ఆయన పోరాట స్ఫూర్తికి ఇది ఒక ముఖ్యమైన ప్రజాస్వామ్య విజయంగా నిలిచింది.ఈ పరిణామం ఒక విషయాన్ని స్పష్టంగా చాటిచెబుతోంది విద్యార్థుల ఆకాంక్షలను, యువత భవిష్యత్తును ఏ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయలేదు.విద్యార్థులు ఐక్యంగా నిలబడి, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడితే పాలకులు ప్రజల స్వరానికి తలవంచక తప్పదు.తెలంగాణ మహిళా కాంగ్రెస్ తరఫున విద్యార్థులు, యువత హక్కుల పరిరక్షణకు,పారదర్శకమైన విద్యా వ్యవస్థ నిర్మాణానికి,రాజ్యాంగ విలువల పరిరక్షణకు జరిగే ప్రతి ప్రజాస్వామ్య ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.



# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటు

మొదటిపేజీ తరువాయి..

ఆసుపత్రికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఆయన హార్ట్ ఫంక్షనింగ్ నియంత్రణలో ఉందని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించారు. వైద్య పరీక్షల్లో ఆయనకు లంగ్స్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించినట్లు డాక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై వస్తున్న వదంతులను నమ్మవద్దని వైద్యులు, కుటుంబ సభ్యులు కోరారు. అంతకుముందు ఆయన పరిస్థితి విషమంగా ఉందన్న వార్తలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్



వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు తదితర నాయకులు వరంగల్ బయల్దేరి వెళ్లారు. పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకైన పాత్ర పోషించిన ఆయనకు పార్టీ శ్రేణుల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించడంతో అభిమానులు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని పార్టీ నాయకులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.
హనుమకొండ రోహిణి ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ మమతా రెడ్డి వైద్య బృందంతో కలిసి నిర్విరామంగా శ్రమించి, రికార్డు స్థాయిలో 9 సార్లు సీపీఆర్ చేసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రాణదానం చేశారు. 9వ సారి సీపీఆర్ ఫలించి గుండె మళ్లీ కొట్టుకోవడంతో.. ఈ మెడికల్ మిరాకిల్ చేసిన డాక్టర్ మమతపై నాయకులు అభినందనల వర్షం కురిపించారు. మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు స్పందించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం స్థిరంగానే ఉందని, కానీ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్తగా హైదరాబాద్‌కు తరలిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. మరోసారి ఇలాంటి పరిస్థితి రాకుండా మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు వెల్లడించారు.

### 2278.14 కోట్లు

# మంజూరు

మొదటిపేజీ తరువాయి..

సిద్ధం చేసింది. ఇక ఏరోప్లేన్ లో కూర్చుని ఆదిలాబాద్ అందాలు చూస్తూ విహరిం చే సమయం ఆసన్నమైంది. అదిలాబాదులో ఎయిర్పోర్ట్, ఎయిర్ఫోర్స్ శిక్షణ కేంద్రం ఏ ర్పాటు చేసేందుకు ప్రభు త్వం జీవో ఎం ఎ స్ నంబర్ 36ను విడుదల చేసింది. మొత్తం 2009.23 ఎకరాలు భూసేకరణ తో పాటు వివిధ అభివృద్ధి పనుల కోసం 2278.14 కోట్లు మంజూరు చేసింది. వెంటనే భూసేకర ణ పనులు ప్రారం భించాల ని ఆదేశాలు జారీ చేసింది. 9000 ఫీట్ల లాంగ్ రన్ వే తో పాటు ఆదిలాబా ద్ జిల్లా కేంద్రం నుంచి అను కుంట గ్రామం వరకు విశాల మైన రోడ్డు ఏర్పాటు కానుం ది. ఇందుకోసం రూ 35 కోట్లు మంజూరయ్యాయి. హై టెన్ష న్ టవర్ల మళ్లింపు కోసం రూ 310 కోట్లు, ఇరిగేషన్, మిషన్ భగీరథ గ్రిడ్, ఇన్ఫ్రా డివిజన్ పనుల కోసం 320 కోట్లు, ఎలక్ట్రికల్ పోల్స్ ప నుల కోసం 18.75 కోట్లు భూ సేకరణ కోసం రూ 1555.11 కోట్లు మొత్తం రూ 2278.14 కోట్లు మం జూరయ్యాయి. త్వరలో ప నులు ప్రారంభం కానున్నా యి. గత కొంతకాలంగా ఆది లాబాద్ పార్లమెంటు సభ్యు లు గోడం నగేష్, ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఎయిర్పోర్ట్ నిర్మాణం కోసం అహర్నిశలు అడ్డంకులు తొలగించేందుకు కృషి చేస్తూ వస్తున్నారు. ఢిల్లీలో పెద్దలను కలుస్తూ తమదైన రీతిలో తీవ్ర ప్రయత్నాలు జ రిపారు. అంతేకాకుండా రా ష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితంగా మెలుగుతూ ఇక్కడ కూ డా ఎలాంటి ఆటంకాలు కల గకుండా రాష్ట్ర ప్రభుత్వంతో కూడా ఎప్పటికప్పుడు సం ప్రదింపులు జరిపి విజయం సాధించారు. దీంతో జిల్లా ప్ర జలు హర్షవర్ వ్యక్తం చేస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వం త్వ రలో ఈ ఎయిర్ పోర్ట్, ఎయి ర్ ఫోర్స్ నిర్మాణాలకు శంకు స్థాపనలు కూడా చేసేందుకు సన్నహాలు చేస్తున్నట్లు తెలు స్తోంది. గతంలో కేవలం ఏర్పోర్ట్ నిర్మాణానికి మాత్ర మే ముందుకు వచ్చిన కేంద్ర ప్రభుత్వం సాధ్యసాధ్యాల ను పరిశీలించి ఏయిర్ఫోర్స్ ఏర్పాటుకు కూడా ముందు కు వచ్చింది. అదిలాబాద్ లో విమానాశ్రయం ఏర్పా టు కోసం నిధులు మంజూ రు చేస్తూ జీవో జారీ కావడం తో జిల్లా ప్రజలు హర్షం వ్య క్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వాని కి ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపారు. ప నులను కూడా వేగవం తం గా త్వరలో ప్రారంభించాల ని జిల్లా ప్రజలు కోరుతున్నా రు.

# వాహన దొంగతనాలకు పాల్పడే ముఠా గుట్టు రట్టు

**కేసును ఛేదించిన నేరడిగొం డ పోలీసులు**
**16 మంది నిందితులపై కేసు**
**పది మంది అరెస్ట్ – ఆరుగు రు పరారీ**
**దొంగిలించిన 7 మోటార్ సైకి ల్స్, 3 ఆటోలు, 1 కారు, ఒ క కత్తి, 8 మొబైల్ ఫోన్స్, 1500 నగదు స్వాధీనం**
**దొంగలించిన 7 ద్విచక్ర వా హనాలు, మూడు ఆటోల విలువ దాదాపు 17 లక్షలు**
**ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమె రాలు ఏర్పాటు చేసుకోవాలి**
**నంబర్ ప్లేట్ లేకుండా వా హనాలు నడిపితే చర్యలు తప్పవు**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26, (ప్రజా జ్యోతి) గత కొద్ది నెలలుగా ఉమ్మడి వరంగల్, కరీంనగర్, హైద రాబాద్ జిల్లాలలో నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న ముఠా ఆటలను కట్టడి చే సి, మొట్టమొదటిసారిగా జి ల్లా పోలీసులు వారిని పట్టు కున్నారు. జిల్లాలో వాహన చోరీలకు పాల్పడుతున్న ముఠా నేరాలను నేరడిగొండ పోలీసులు కేసును ఛేదించా రని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్, ఐపీఎస్ ఆదివారం పోలీస్ ఎ.ఆర్ హెడ్ కోటర్స్ నందు ఏర్పాటు చేసిన స మావేశంలో వివరాలను వె ల్లడించారు.ఈనెల 21 వ తారీఖున ఆదిలాబాద్ పట్ట ణంలో రిమ్స్ ఎదురుగా ఒక ఆటోను దొంగతనం చేయ డానికి ప్రయత్నించిన ముఠా సభ్యులను ఎలాగైనా పట్టు కోవాలనే ఉద్దేశంతో జిల్లా ఎ స్పీ ప్రత్యేక తనిఖీలను ఏ ర్పాటు చేయడంతో, నింది తులు జులై 24 వ తేదీన రా త్రి సమయంలో కుప్టి ఘాట్ వద్ద పోలీసులు వాహన త నిఖీలు నిర్వహిస్తున్న సమ యంలో ఒక కారులో 5 గు రు వ్యక్తులు ఉన్నటు, అం దులో నుండి ఇద్దరు వ్యక్తు లు కారు నుండి దిగి, ఒకరు కత్తి తీసి మమ్ములనే అపు తావా, చంపుతా అని బెది రించగా, మరో వ్యక్తి పోలీసు లను నెట్టేసి కారులో తప్పిం చుకొని పారిపోయారు. తేదీ 25 న ఆ నిందితులను ఎ లాగైనా పట్టుకోవాలని వాం కిడి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేయుచుండగా అట్టి కారు ను అపి అందులో ఉ న్న 5 గురు వ్యక్తులను అదు పులోకి తీసుకోని, విచారిం చగా నిందితులలోని ప్రధాన సభ్యులు ఎ1 యాసర్, ఎ6 సోహెల్ వాహన డ్రైవర్లుగా పనిచేస్తూ ఊర్లను తిరుగు తూ దొంగలించవలసిన వా హనాలను గుర్తించి, ముఠా సభ్యులకు తెలియజేస్తార ని, ఈ ముఠా సభ్యులు వ చ్చి, ఒక కారు ను కిరాయికి తీసుకోని పార్క్ చేసి ఉన్న వెహికల్స్ ను, తమ ముఠా సభ్యులైన 9 మంది నేరస్తు లతో కలిసి దొంగలించి ఇఫ్తే కర్, షైక్ అబుతాల కు అ మ్మేవారని తెలిపారు. ఈ ముఠా సభ్యులైన 10 మంది నేరస్తులను ఆదివారం అరె స్ట్ చేసి వారి వద్ద నుండి 7 బైక్ లు, 3 ఆటోలు, 8 సెల్ ఫోన్లు, 1 కత్తి, 1 కారు, 150 0 రూపాయలు స్వాధీనం చే సుకోవడం జరిగిందని తెలి పారు. బహిరంగ మార్కెట్లో ఏడు ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోల విలువ దా దాపు 17 లక్షల వరకు ఉం టుందని తెలిపారు. మరో 6 మంది నిందితులు పరారీలో ఉండగా వారి కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గా లింపు చర్యలు కొనసాగుతు న్నాయి అన్నారు.జిల్లా పోలీ సులు మొట్టమొదటిసారిగా ఈ నేరస్తులను గుర్తించి ము ఠా గుట్టు రట్టు చేసినట్లు తె లిపారు. గత కొన్ని నెలలు గా నేరాలు చేస్తున్న ఎవరికీ చిక్కకుండా తిరుగుతున్న ముఠా సభ్యులను అరెస్ట్ చే యడం జరిగిందని జిల్లా ఎ స్పీ పత్రికా ముఖంగా వివ రాలను వెల్లడించారు.





**అరెస్టైన నిందితులు:**

ఎ1) యాసర్ అహ్మద్ (25) రామ్‌నగర్, నిర్మల్, ఎ2) అ క్బర్ ఖాన్ (21), జోహర్ న గర్ (సోఫీనగర్),నిర్మల్,ఎ3) ఉమర్ ఖాన్ (23), జోహర్ నగర్ (సోఫీనగర్), నిర్మల్, ఎ4) అబ్దుల్ ఫారూక్ (29) గుల్జార్ మార్కెట్, నిర్మల్,
ఎ5) అర్బాస్ ఖాన్ (26) బు ధవార్‌పేట్, నిర్మల్, ఎ6) మ హ్మద్ అద్నాన్ అహ్మద్ @ సోహైల్ (25), స్వగ్రామం బాగులవాడ, ప్రస్తుతం: సో ఫీనగర్, నిర్మల్,ఎ7) నాసిర్ బిన్ జావీద్ (25), ఆదర్శన గర్, నిర్మల్, ఎ8) ఆజామ్ ఖాన్ (33), సోఫీనగర్, నిర్మ ల్,ఎ9) షేక్ ఇఫ్తేఖార్ (30), మదీనా కాలనీ (ఆస్రాకాల నీ), నిర్మల్,(రిసీవర్), ఎ10) షేక్ అబూ తలాహా (19), ఆ దర్శనగర్, నిర్మల్,(రిసీవర్) లు అరెస్ట్ అయ్యారని తెలి పారు.ఎ11) ఇమ్రాన్, నిర్మ ల్,ఎ12) జైన్, నిజామాబా ద్.ఎ13) జునైద్, ఆదర్శనగ ర్, నిర్మల్,ఎ14) సోఫియా న్, బుధవార్‌పేట్, నిర్మల్, ఎ15) ఫర్దీన్,ఎ16) అదనా న్ @ అయాన్ లు పరారీలో ఉన్నారని, వారి కోసం గా లింపు చర్యలు చేపడుతు న్నట్లు తెలిపారు.జిల్లాలో వాహనాలను సురక్షిత ప్రదే శాల్లో పార్క్ చేయాలని, వీ లైనంత వరకు సీసీటీవీ ని ఘా ఉన్న ప్రాంతాలను ఎం పిక చేసుకోవాలని జిల్లా ఎ స్పీ ప్రజలకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా వాహన చోరీలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంట నే సమీప పోలీస్ స్టేషన్‌కు, లేదా డయల్ -100కు సమా చారం అందించాలని కోరా రు. ప్రజలకు సిసిటీవీ కెమె రాల ఆవశ్యకతను తెలియ జేస్తూ ప్రతి ఒక్కరూ సిసిటీ వీ కెమెరాలను ఏర్పాటు చే సుకునే విధంగా కృషి చే యాలని తెలిపారు. అదేవి ధంగా నంబర్ ప్లేట్ లేకుండ వాహనం నడిపినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తప్ప వని, ప్రతి ఒక్కరూ సరైన నంబర్ ప్లేట్లు వినియోగిం చాలని తెలిపారు. నంబర్ ప్లేట్లు చేంజ్ చేసిన, ట్యాంప రింగ్ చేసిన వారిపై చట్ట ప్ర కారం చర్యలు తప్పవని కే సులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో ఉట్నూర్ ఏఎస్పీ రు త్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడసీఐ సిహెచ్ రమేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశే ఖర్, నేరడిగొండ ఎస్ఐ స య్యద్ ఇమ్రాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆవేదనకే కేంద్రం స్పందించింది

### తెలంగాణలో యువ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలి: ఎంపీ రఘునందన్ రావు

### సదాశివపేటలో బ్రెస్ట్ క్యాన్సర్ స్కీనింగ్ శిబిరంలో పాల్గొన్న ఎంపీ

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా రాజకీయ విజయం కాదని, విద్యార్థుల ఆవేదన, తల్లిదండ్రుల ఆందోళనను గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న బాధ్యతాయుత నిర్ణయమని మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శిశిర ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి హాజరైన అనంతరం ఆయన



మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పేపర్ లీక్ వివాదంలో బీజేపీ బాధ్యతను అంగీకరించినట్లేనా? అనే ప్రశ్నకు స్పందిస్తూ.. అది ఎవరి రాజకీయ విజయం కాదని స్పష్టం చేశారు. విద్యార్థుల బాధ, వారి భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. రాజకీయాల్లో తప్పు జరిగితే బాధ్యత వహించి పదవికి రాజీనామా చేసే సంస్కృతి చాలా కాలంగా తగ్గిపోయిందని, అయితే బీజేపీ మాత్రం బాధ్యత స్వీకరించి నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. పేపర్ లీక్ జరిగిన వెంటనే పరీక్షను రద్దు చేసి, తిరిగి నిర్వహించి, విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగకుండా ఫలితాలు ప్రకటించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యతాయుత వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పేపర్ లీక్ అంశంపై ప్రస్తుతం విమర్శలు చేస్తున్న నేతలు, గతంలో తెలంగాణలో ప్రశ్నాపత్రాలు వాట్సాప్ ద్వారా విక్రయించబడిన ఘటనల సమయంలో ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అప్పటి ముఖ్యమంత్రి రాజీనామా ఎందుకు కోరలేదని నిలదీశారు. ఇప్పుడు రాజకీయ విమర్శలు చేస్తున్న వారికి ఆ నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఇప్పటికీ పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రి లేకపోవడంపై స్పందిస్తూ.. ఇది రాష్ట్ర విద్యా వ్యవస్థకు మంచిది కాదన్నారు. అధికార పార్టీలో యువ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ వారికి అవకాశాలు కల్పించడం లేదని విమర్శించారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తే ప్రభుత్వానికి మంచి పేరు రావడంతో పాటు పాలన కూడా మరింత సమర్థవంతంగా సాగుతుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయానికి ఢిల్లీ నాయకత్వం వైపు చూడకుండా స్వతంత్రంగా



నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో గెలిచిన యువ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు. ముఖ్యంగా రోహిత్ రెడ్డి, పరకాల యశస్వినీ రెడ్డి, పర్ణిక రెడ్డి వంటి యువ నాయకులకు బాధ్యతలు అప్పగిస్తే కొత్త ఆలోచనలతో పాలన ముందుకు సాగుతుందని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద అనేక శాఖలు ఉండటం వల్ల పరిపాలనపై ప్రభావం పడుతోందని విమర్శించిన రఘునందన్ రావు, శాఖలను ఇతర మంత్రులకు అప్పగించడం ద్వారా పాలన వేగవంతమవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలకు రాహుల్ గాంధీ అనుమతి కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదని, ముఖ్యమంత్రి తన రాజ్యాంగబద్ధ అధికారాలను వినియోగించి రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. మొత్తంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా, పేపర్ లీక్ వ్యవహారం, తెలంగాణలో విద్యాశాఖ మంత్రి నియామకం, యువ నాయకత్వానికి అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో తీవ్ర విషాదం..

### ప్రమాదవ శాత్తు ప్రాజెక్టులో పడి నలుగురు మృతి!

నిజామాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం వెలుగు చూసింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును చూసేందుకు వచ్చిన నలుగురు వ్యక్తులు ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయి గల్లంతు అయ్యారు. అయితే బాధితుల కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రెస్క్యూ టీంతో పాటు హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాల వెలికితీసేందుకు రంగంలోకి దిగారు. ఇప్పటి వరకు ముగ్గురు మృతదేహాలను వెలికి తీశారు. మరో వ్యక్తి మృతదేహం కోసం గజ ఈతగాళ్ల సహాయంతో ముమ్మరంగా గాలిస్తున్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967